# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 22, అక్టోబర్ 2026 16 పేజీలు






సీఎస్‌లో...

## పెద్దమ్మతల్లి ఆలయానికి కొత్త పాలకవర్గం ఎప్పుడూ?

ఐదు నెలలుగా పెండింగ్‌లో పాలకవర్గ నియామకం

గత నియామకం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం



అమరవీరుల త్యాగ ఫలితమే

సీఎస్‌లో...

# శాంతి, సౌభ్రాతృత్వం

### జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించిన పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు సమాజంలో కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా బుధవారం ఖమ్మం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



అమరవీరుల త్యాగాలే

# పోలీస్ శాఖకు స్ఫూర్తి

16 లో..

### 154 మంది పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక్ శస్త్ర నిర్వహించి గౌరవ వందనం సమర్పించగా,

## ఎలక్ట్రిక్ వాహనాలపై ..

# ఆసక్తి

రోజురోజుకు పెరుగుతున్న వాహనాల కొనుగోలు

ధరలకు వెనకాడని వాహనదారులు

దీపావళి నాటికి మరింత పెరగనున్న వాహనాల కొనుగోలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతుంది. ఇక ముందు కూడా ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. పెట్రోల్, డీజిల్‌తో వాహనాలను నడపటం, నిర్వహించటం వాహనదారులకు భారంగా పరిణమించింది. మైలేజీ తక్కువ దూరం రావడం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాటితో వాహనాలను నడపకుండా పక్కన పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాలు ఉండి కూడా ప్రయోజనం లేకుండా పోతుంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసుకునేందుకు ఎక్కువ శాతం మంది ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు సంఖ్య ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరుగుతుంది. దసరా పర్వదినం సందర్భంగా ఎంతోమంది ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసుకుని పూజలు చేయించారు. దీపావళి నాటికి ఈ వాహనాల కొనుగోలు సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు భారం కావడంతో చార్జింగ్తో ఎక్కువ దూరం ప్రయాణం చేయవచ్చని వాహనదారులు ఎలక్ట్రిక్ వాహనాలకు కొనుగోలు పట్ల మొగ్గు చూపుతున్నారు. కారుకు 500 రూపాయలు ఖర్చు చేసి ఒక్కసారి ఛార్జింగ్ పెడితే నాలుగు నుంచి ఐదువేల పెట్రోల్ ఖర్చు తగ్గుతుందని వాహనదారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా 500 కిలోమీటర్లు దూరం ప్రయాణించవచ్చని అంటున్నారు. ఈ వాహనాలు శబ్దం లేకుండా సైలెంట్ గా రహదారులపై నడుపుతున్నారు.

2వ పేజీలో...





వివరాలు లోపలి పేజీల్లో...

## ఘనంగా అమ్మవారి..

# శోభాయాత్ర

కాకర్ల- గానుగపాడు రోడ్

# డేంజర్ జోన్ !!

చెట్ల పొదలతో కమ్మేసిన రహదారి

పాలగుట్ట వద్ద పొంచి ఉన్న ప్రమాదం



సీఎస్‌లో...

## ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి

మొదటి పేజీ తరువాయి..

స్మూత్ గా నడుపుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరాన్ని ప్రయాణిస్తూ వాహనదారులు ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ వాహనాల కొనుగోలు సంఖ్య పెరుగుతుంది. దసరా పర్వదినం సందర్భంగా ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసుకున్న వాహనదారులు రహదారులపై ప్రయాణిస్తుండగా మరి కొంతమంది దీపావళి నాటికి కొనుగోలు చేసుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఆయా కంపెనీలు ఆఫర్లు ఇస్తుండడంతో కొనుగోలుపై దృష్టి సారించారు. అంతేకాకుండా వాహనాల కొనుగోలుకు రాయితీలు ఇవ్వడంతో పాటు ఫైనాన్స్ సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. దీంతో కొనుగోళ్ల సంఖ్య పెరుగుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ వాహనదారులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. పెట్రోల్ తో నడిపే ద్విచక్ర వాహనాల ధరలు ఎలక్ట్రిక్ వాహనాల ధరలను పరిశీలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల ధరలు 20వేల రూపాయల నుంచి 40 వేల రూపాయల వరకు అధికంగా ఉంటుంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా డీజిల్ తో నడిపే కారు ధరలను ఎలక్ట్రిక్ కార్ల ధరలను పరిశీలిస్తే ఎలక్ట్రిక్ కారు ధర సుమారు 70 వేల రూపాయలు ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ వాహనదారులు కొనుగోలు విషయంలో వెనక్కి తగ్గటం లేదు. జనాభాకు అనుగుణంగా వాహనాల కొనుగోలు సంఖ్య ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు పెరిగినప్పటికీ వాహనదారులు మాత్రం సౌకర్యాన్ని చూసుకుంటున్నారు. ఖర్చును తగ్గించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు రోజురోజుకు పెరుగుతుంది. ఇది ఇలా ఉండగా ఈసారి నిత్యావసర వస్తువుల ధరల మంట దసరా పండుగపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఒకవైపు కూరగాయలు మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజానీకం నామమాత్రంగానే దసరా పండుగను జరుపుకున్నారు. కందిపప్పు కిలో 160 రూపాయలు ధర పలికింది. పంచదార కిలో 60 రూపాయలు, చింతపండు కిలో 150 రూపాయలు, పామాయిల్ కిలో 146 రూపాయలు, సన్ఫ్లవర్ ఆయిల్ కిలో 170 రూపాయలు పల్లీ నూనె కిలో 180 రూపాయలు ధర పలికింది. దీంతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడింది. ఆదాయం తక్కువగా ఉండటం ధరలు పెరగడంతో పండుగ పూట పిండి వంటలు కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. కాగా సన్న బియ్యం క్వింటా ధర ఎనిమిది వేల రూపాయలకు చేరింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ధాన్యం ఉత్పత్తి తగ్గడంతో సన్నబియ్యం ధరలు ఆకాశానికి చేరాయి. యాసంగి సీజన్ నాటికి ఈ సన్న బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా సామాన్య ప్రజల జీవనం ఆగమ్యగోచరంగా తయారైంది. భవిష్యత్తును తలచుకొని ఆందోళన చెందుతున్నారు. ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



## అంబులెన్స్‌కు అడ్డంగా దేవీ నవరాత్రుల డీజే ఊరేగింపు.

### మద్యం మత్తులో యువకుల హల్‌చల్..

### ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

**పాల్వంచ టౌన్ ,అక్టోబర్ 21,ప్రభాత వార్త:**
పాల్వంచ మండలంలో దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన డీజే ఊరేగింపు కొంతసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించింది. ఈ క్రమంలో అత్యవసర సేవల కోసం వెళ్తున్న ఒక అంబులెన్స్ ఊరేగింపు కారణంగా కొంతసేపు నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఊరేగింపులో పాల్గొన్న కొందరు యువకులు మద్యం మత్తులో నృత్యాలు చేస్తూ రహదారిపై హల్‌చల్ సృష్టించారని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతో పాటు అత్యవసర సేవలకు కూడా అంతరాయం కలిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలను ఆనందోత్సాహాలతో నిర్వహించడం అభినందనీయమే అయినప్పటికీ, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా నిర్వాహకులు, పాల్గొనేవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబు క్యాంప్‌లో వైభవంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

### విశేష అలంకరణల్లో దర్శనమిచ్చిన అమ్మవారు..

### భక్తిశ్రద్ధలతో పూజలు

### పూజల్లో పాల్గొన్న సీఐ నరేష్ దంపతులు





**కొత్తగూడెం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలోని బాబు క్యాంప్ (చిన్న క్యాంప్) శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉత్సవాల్లో భాగంగా 108 కలశాలతో పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, లలితా సహస్రనామ పారాయణం, మహానైవేద్యం, హారతి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సిఐ నరేష్ దంపతులు కుటుంబ సమేతంగా పూజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు చేశారు. అమ్మవారి దర్శనం కోసం తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. నవరాత్రుల్లో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాసాలు, దీపాలంకరణ, మహిషాసుర మర్దిని పూజలు, విజయదశమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా శమీపూజ, అమ్మవారి ఊరేగింపు, వాహన పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ పాలక మండలి సభ్యులు తెలిపారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### బతుకమ్మకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**తల్లాడ అక్టోబర్ 21 ప్రభాత వార్త**





తల్లాడ లో బతుకమ్మ ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాఘమై దయానంద్ పాల్గొని బతుకమ్మలకు పూజలు నిర్వహించారు బుధవారం రాత్రి రింగ్ రోడ్డు వద్ద నారాయణపురం నుండి మహిళలు కోలాటం ఆడుకుంటూ రింగ్ రోడ్డుకు చేరగా యువకు లు కేరింత లు కొట్టగా మహిళలు కోలాటం పాడారు తాసిల్దార్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో యువకులు బాంబులు కాల్చుతూ జగన్ రేవంత్ రెడ్డి డాక్టర్ మట్టా దయా నందు పాటలకు కేరింతలు కొట్టారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి ఆకర్షణగా నిలిచారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ గుడుగూరు లక్ష్మీరెడ్డి డి వీరారెడ్డి గోవిందు శ్రీనివాసరావు వెదురు కృష్ణారెడ్డి పొట్టేటి జనార్దన్ రెడ్డి దివెల కృష్ణయ్య పిశరత్ వెంకటనారాయణ రెడ్డి కోదూరు రాము తుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లికార్జునరావు జోసెఫ్త తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడిగా హుస్సేన్

**తల్లాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా తల్లాడ మండలానికి చెందిన షేక్ హుస్సేన్ ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల అధ్యక్షులను నియమించగా అందులో ఖమ్మం జిల్లాకు తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు షేక్ హుస్సేన్ ను నియమించారు 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో తల్లాడ మండలం నుండి క్రియాశీలకంగా పనిచేశారు మలిదశ ఉద్యమం ఆరంభ సమయంలో తల్లాడ మండలంలో ఆంధ్ర



ప్రభావం వల్ల ఉద్యమంపై మండల ప్రజలు అంత ఆసక్తి కనపరచలేదు అందులో మండలంలో సిపిఎం కాంగ్రెస్ టిడిపి పటిష్టంగా ఉండడంవల్ల ఒకరిద్దరు నాయకులు జండాలు పట్టుకొని తిరుగుతుండగా హేళనకు గురయ్యారు ఆ సమయంలో దివంగత ఉద్యమ నాయకుడు మోదుగ ఆశీర్వాదం డి ఆర్ కే రాజు షేక్ హుస్సేన్లు కలిసి కళాకారులతో ధూంధాం లు నిర్వహిస్తూ కొంత మేరకు తెలంగాణ ఉద్యమంలో కార్యకర్తలను ఆకర్షితులను చేశారు కెసిఆర్ కుమార్తెఇటీవల బిఆర్ఎస్ నుండి వెళ్లి టిఆర్ఎస్ పార్టీ స్థాపించడంతో హుస్సేన్ ను కవిత జిల్లా అధ్యక్షుడిగా నియమించారు మొదటినుండి హుస్సేన్ కవితకు విధేయుడుగాని ఉంటున్నారు ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ తనకు జిల్లా స్థాయిలో అధ్యక్ష పదవి కట్టబెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో కవిత స్థాపించిన పార్టీ టిఆర్ఎస్ బలోపేతం కోసం తన శక్తి మేర కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# చదువుకున్న యువతలో మార్పు రావడం కోసం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ

### డిగ్రీ పూర్తి చేసిన యువత ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

**తల్లాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త**

ప్రధానంగా చదువుకున్న యువత పెడదారి పడుతుందని చదువుకున్న ఉద్యోగాలు రావడంలేదని బాధతో చెడు అలవాట్ల కు బానిసవుతున్నారని వారిలో మార్పు తీసుకురావడం కోసమే వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ వెల్లడించారు బుధవారం సాయంత్రం క్రీడామైదానంలో క్రీడాకారులతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన యువత కు ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తద్వారా విద్యార్థులు పోటీ పరీక్షలకు పోటీపడి శిక్షణ తీసుకున్న సరియైన అవకాశాలు లేక పెడదారి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తాను దశాబ్ద కాలం నుండి మేధావులతో కలిసి సాధారణ పౌరులతో పాటు యువత కోసం అనేక సెమినార్లు నిర్వహించడం జరిగింద ని గుర్తు చేశారు ఎన్నికల సమయంలో ఓట్లు దండుకోవడం కోసం ప్రధాన రాజకీయ పార్టీలు అమలు గాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 2023 చివరి నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఓటు అప్లై చేసుకోకుంటే గ్రాడ్యుయేషన్ చేసి నా ప్రయోజనం ఉండదని ఓటు ద్వారానే మార్పు కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా వెంకటయ్య గుజ్జువెంకన్న షేక్ ఈ సూప్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంఘసాని శ్రీనివాసరావు షేక్ ఖాజా మియా తోట సంపత్ ఎండి బహదూర్ షేక్ మేరాజ్తదితరులు పాల్గొన్నారు

# వలస కూలి పై వ్యక్తి దాడి

### తీవ్రగాయాలైన కూలిని ఖమ్మం అసుపత్రికి తరలింపు దాడి చేసిన వ్యక్తి పై పోలీస్ కఠిన చర్య తీసుకోవాలి..

**కారేపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త**

ఉపాధి కోసం ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన 19 ఏళ్ల వలస కూలీపై వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన సింగరేణి మండలం మాణిక్యారంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..బతుకు దెరువు కోసం కొందరు యువకులు ఇతర రాష్ట్రం నుంచి వచ్చి మాణిక్యారం ప్రాంతంలో కూలి పని చేసుకుంటున్నారు. వలస కూలీ రాజు (19) అనే యువకుడు మాణిక్యారంలో ఓ వ్యక్తి వద్ద కూలీ పనులకు కుదిరాడు. నెల రోజు క్రింత అ వ్యక్తి వద్ద నుండి పని మానివేసి మరో రైతు వద్ద పనికి కుదిరినాడు. దీనిని మనస్సులో పెట్టుకున్న సదరు వ్యక్తి బుధవారం వలస కూలి రాజుపై దాడి చేశారు. ఈ ఘటనలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని ను స్థానికులు కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా పోలీస్ వారు వివరాలు సేకరించి అతనిని కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అతనిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలి వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు కుటుంబాన్ని పోషించుకునేందుకు సుదూర ప్రాంతం నుంచి వచ్చి వలస కూలి రాజు పై మాణిక్యరం గ్రామానికి చెందిన భూక్య కోటయ్య అనే రైతు దాడి చేయడానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీవ్రంగా గాయపడిన రాజుని సహచర కూలీలు, స్థానికులు ఫిర్యాదు చేయుటకు వస్తే కేసు నమోదు చేయకుండా కూలిని ఆసుపత్రికి తరలించమని సలహా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కూలి పై దాడి చేసి తీవ్రంగా



గాయపరిచిన ఘటనపై విచారణ జరిపి దాడికి పాల్పడిన రైతుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అతి తక్కువ కూలి ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకోవడమే కాకుండా భౌతిక దాడులకు పాల్పడటం సరికాదన్నారు. గాయపడిన వలస కూలి రాజు వైద్య ఖర్చులు దాడికి పాల్పడిన రైతు చెల్లించి, మెరుగైన వైద్యం అందించేలా పోలీస్ వారు చర్యలు తీసుకొవాలని భవిష్యత్తులో కూలీలపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు కేశగాని ఉపేందర్, యనమనగండ్ల రవి తదితరులు ఉన్నారు.

## తండ్రికి కొరివి పెట్టిన చిన్నారి

**పెనుబల్లి, అక్టోబర్ 21, ప్రభాతవా ర్త**

ముక్కుపచ్చలారని ఓ చిన్నారి తన తండ్రి ఆఖరి కోరికను నెరవేరుస్తూ అంతిమ సంస్కారాలు నిర్వహించిన హృదయ విదారక ఘటన పెనుబల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వంగా వంశీకి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విజయదశమి పండుగ రాత్రి 9 గంటల సమయంలో కన్నుమూశారు. కాగా, తాను మరణిస్తే తన అంత్యక్రియల్లో పెద్ద కుమార్తె బిందుశ్రీయే తలకొరివి పెట్టాలని వంశీ జీవించి ఉన్న సమయంలోనే తన చివరి కోరికగా తెలిపాడు. వంశి కోరికను గౌరవమిస్తూ బంధువులు, కుటుంబ



సభ్యులు ఆ చిన్నారి చేతుల మీదుగానే అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తూ బిందుశ్రీ తన తండ్రి చితికి నిప్పు పెట్టి కడసారి వీడ్కోలు పలికిన తీరు చూసిన వారిని తీవ్రంగా కలచివేసింది. పండుగ వేళ వంశీ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.




## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెద్దబ్బాయి మృతి

**మధిర అక్టోబర్ 21 ప్రభాతవార్త**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం అధ్యక్షులు దేవ భక్తుని సత్యనారాయణ (పెద్దబ్బాయి) బుధవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈయన మృతి చెందిన తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ నాయకులు వివిధ గ్రామాలకు ప్రాంతాలకు చెందిన ముఖ్య నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పెద్దబ్బాయి మృతి పార్టీకి తీరనిలోటు రామచంద్రపురం లో పెద్దబ్బాయి మరణం కాంగ్రెస్ పార్టీకి తీర్చని లోటని మండల కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి కర్ణాటి రామారావు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ స్థానిక సర్పంచ్ మేదరమెట్లలీలా నరసింహారావుకరివేద రాంబాబు బొగ్గుల కృష్ణారెడ్డి కృష్ణయ్య రమేష్ మారయ్య గోపాలకృష్ణ గోపి సిపిఐ నాయకురాలు మందడపు రాణి మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని పూలమాలవేసి నివాళులు అర్పించారు

## రేషన్ షాపుల నుండి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయండి



**తల్లాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల నుండి 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సిపిఎం మండల కమిటీ విజ్ఞప్తి చేసింది బుధవారం గడ్డ కృష్ణయ్య భవన్లో నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ ప్రభావం వల్ల వ్యవసాయ కూలీలు రైతులు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరోవైపు నిత్యవసర వస్తువులు ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయని ఈ నేపథ్యంలో ప్రభుత్వం రేషన్ దుకాణాల నుండి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అయినాల రామలింగేశ్వర రావు పులి కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ చల్లా నాగేశ్వరరావు ఆదూరి జీవరత్నం అనుములు కృష్ణయ్య పెరసాని వెంకటయ్య కట్టా దర్గయ్య గండమాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**టేకులపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం ఎర్రయ్య గూడెం గ్రామానికి చెందిన వర్ష వీరస్వామి 40 సం. వ్యక్తి సాయంత్రం సుమారు ఐదున్నర గంటలకు టేకులపల్లి వైపు నుండి ఎర్రగుడి గ్రామంలోని అతని ఇంటి వద్దకు వెళుతుండగా మార్గమధ్యమంలో ఇరాయిగూడెం స్టేజి వద్ద బోర్డు వైపు నుండి బైక్ పై ఎదురుగా వస్తున్న మోదుగుల గూడెం గ్రామానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి అతివేగంగా వచ్చి వీరస్వామి బైక్ను డి కొట్టగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఇద్దరినీ అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో వర్ష వీరస్వామి మృతి చెందినట్లు అతని భార్య సారక్క ఫిర్యాదు చేయగా బోడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

### ఆయుష్మిషన్లో ఉద్యోగాల భర్తీకై ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

జాతీయ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయుష్శాఖ ఆధ్వర్యంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్-4పోస్టులు, ఫార్మసిస్ట్-1పోస్టు, సైకోసోషల్ కౌన్సిలర్-1, యోగా ప్రొఫెషనల్-1, మల్టీపర్పస్ వర్కర్-3పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

# కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు తరలిరండి

## మంత్రి సీతక్కచే నేడు కొమరం భీమ్ విగ్రహావిష్కరణ

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 21)**

ఆదివాసీల ఉద్యమ నాయకుడు పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహావిష్కరణ దుమ్ముగూడెం మండలం ములకపాడు వై జంక్షన్ నందు గురువారం జరగనుంది ఈ విగ్రహావిష్కరణకు రాష్ట్ర పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు ఈ కార్యక్రమానికి ఆదివాసి ప్రజానికం వేలాదిగా తరలి రావాలని ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక పిలుపునిచ్చింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో పోరాటాలకు పుట్టినిల్లుగా ఉన్నటువంటి మండల కేంద్రంలో కొమురం భీమ్ విగ్రహం పెట్టాలని ఆదివాసి సంఘాలు ఐక్య కార్యచరణ కమిటీ



సభ్యులు ఐక్యంగా అందరు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అమరుడు కొమరం భీమ్ ఆనాడు నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జల్ జంగిల్ జమీన్ అనే నినాదాలతో భూమికోసం భుక్తి కోసం అడవి మీద హక్కు కోసం పోరాటం చేసి అమరుడయ్యారనీ అతని ఆశయాసాధనాలను ఆదివాసి ప్రజానీకాలికి తెలిసే విధంగా తెలియజేస్తూ జన సమీకరణాన్ని చేయాలని ప్రతి యొక్క ఆదివాసి గూడెం నుండి తండోపతండాలుగా ప్రజలు తరలిరావాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క తో పాటు స్థానిక భద్రాచలం



శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య అశ్వరావుపేట ఇల్లందు పినపాక నియోజకవర్గాల శాసనసభ్యులు జారే ఆదినారాయణ కనకయ్య పాయం వెంకటేశ్వరరావు మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు తాటి వెంకటేశ్వర్లు మెచ్చ నాగేశ్వరావు గుమ్మడి నరసయ్య హాజరుకానున్నారని కమిటీ తెలిపింది కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ములకపాడు లక్ష్మీనగరం గ్రామాల్లో ఆకుపచ్చ తోరణాలతో ఆ ప్రాంతం ముస్తాబయింది

# సాయిబాబా వారి స్వర్ణ సింహాసనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులు

**భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :**

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా వారి మందిరంలో మంగళవారం విజయదశమి పర్వదినం రోజున బాబా వారికి స్వర్ణ సింహాసనం అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. భద్రాచలం రామాలయం తో పాటు సాయిబాబా ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ వారిని శాలువాతో సత్కరించారు అర్చకులు శ్రీరామ్ శర్మ వారి పేరున గోత్రనామాలతో అర్చన జరిపి తీర్థప్రసాదాలు అందించారు. మరియు పట్టణ డిఎస్పి అరుణ్ కుమార్, సీఐ సట్ల రాజు, పంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణ, మూడవ వార్డు మెంబర్ బొంత రమణ విచ్చేశారు. వీరిని



కూడా చైర్మన్ ఆదినారాయణ శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరూ స్వర్ణ సింహాసనం అలంకరణలో బాబా వారిని దర్శించుకుని పరవశలయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు వన్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్, గౌరవ అధ్యక్షులు కురిచేటి శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మందరపు లక్ష్మీ నాగరాజు, సభ్యులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, చారుగుళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు .

# విజయ దశమి సందర్బంగా సాయిబాబా ఆలయ అధ్యక్షుడికి పాలపిట్ట పోస్టర్ అందచేసిన పర్యావరణ ప్రేమికుడు డా గోళ్ళ భూపతి రావు.

**భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త**

భద్రాచలం జూనియర్ కాలేజ్ దగ్గరలో గల సాయిబాబా ఆలయం నందు విజయదశమి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన పాలపిట్ట మరియు జమ్మిచెట్టు ఉన్న పోస్టరును ఆలయ అధ్యక్షుడు కొమ్మనపల్లి ఆదినారాయణ కు అందుచేయడం జరిగినది, ఈ సందర్భంగా వృక్షమిత్ర డా. గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ విజయదశమి రోజు పాలపిట్ట దర్శనం శుభ సూచకమని పాండవులు అజ్ఞాత వాసం ముగిసన తదుపరి పాలపిట్ట దర్శనం చేసుకొని జమ్మిచె ట్టు మీదఉన్న ఆయుధాలు



తీసుకున్నారని పురాణాలు చెపుతున్నాయి, శ్రీ రాముడు పాలపిట్ట దర్శనం తరువాతే రావణాసురిడిని సంహరించారాని, నీల్నకటుడు కంటం నందు గరళం ఉన్నట్లే పాలపిట్ట కథం నందు నీలురంగు మచ్చవుంటుంది, ఇన్ని శుభసుచకాలు ఉన్న పాలపిట్టను దర్శించుకోవాలని జమ్మి చెట్టును పూజించాలని పర్యావరణ ప్రేమికులు మరియు ప్రజలకు తెలియచేసారు, ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి గొర్ల వెంకటేశ్వర రావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరాంశర్మ, సమాజ సేవకుడు కడాలి నాగరాజు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పుణ్య తిథి సందర్భంగా బాబా వారి ఆలయంలో పూజలు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 21)**

విజయ దశమి సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ దత్తశేష సాయిబాబా వారి ఆలయంలో బాబా వారి నూట ఎనిమిదవ పుణ్యతిథి సందర్భంగా మంగళవారం సమాధి సేవ నిర్వహించారు ఈ సందర్భంగా కాగడా హారతి తో బాబావారి మేల్కొలుపు పుణ్యస్నానం క్షీరాభిషేకం అనంతరం పట్టువస్త్రాలతో



వివిధరకాల పూలతో బాబా వారిని అలంకరించి అంగరంగవైభవంగా సమాధి సేవ నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని



బాబా వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి బాబావారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో శ్రీ దత్త శేష సాయి బాబా కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు




## పర్ణశాలలో వైభవంగా స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం





**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 21)**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి అనుబంధ ఆలయమైన పర్ణశాల దేవాలయం నందు పర్ణశాల దేవాలయం జీరో ధారణ జరిగి 52 సంవత్సరాలు పురస్కరించి బుధవారం స్వామివారికి ఏకాంతంగా పంచామృత అభిషేకము సుందరకాండ పారాయణ మహా పూర్ణాహుతి హవనము తదుపరి స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవము మహా పట్టాభిషేకం మహోత్సవము మహా నివేదన తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు సాయంత్రం 4:00 గంటలకు స్వామివారు తిరువీధి సేవగా బయలుదేరి దసరా మండపము వద్ద శమీ పూజ నిర్వహించి అశ్వావాహ్నాన పై ఆలయానికి స్వామివారు ఊరేగింపుగా వచ్చారు నివేదన తీర్థ ప్రసాద గోష్టితో ఈ కార్యక్రమాలు పూర్తయ్యాయి పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి వాసు ఆలయ వేద పండితులు కిరణ్ కుమార్ ఆచార్యులు భార్గవాచార్యులు నరసింహచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు దర్శనం



**దుమ్ముగూడెం :ప్రభాత వార్త (అక్టోబర్ 21)**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనరంలో వెలసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవములు చివరి



రోజు మంగళవారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో దర్శమిచ్చారు అనంతరం అమ్మవారికి భవాని మాల ధరించిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం భవానీ భక్తులు హోమములు నిర్వహించారు జమ్మిచెట్టు పూజ నిర్వహించారు ఆలయ ప్రాంగణంలో అగ్ని గుండము నిర్వహించారు ఈ కార్యక్రమంలో భవానీలు ఆలయ కమిటీ చైర్మన్ వీరా రాఘవరెడ్డి కమల రాజశేఖర్ గుడ్ల శ్రీనివాస్ రెడ్డి తాతారావు అంజిరెడ్డి హరిబాబు నరేందర్ సందీప్ శివ మురళి రమణమ్మ శ్యామల తులసి మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా దసరా పండుగ సంబరాలు

## జమ్మి ఆకులు లోనే బంగారం.

## విజయానికి శమి వృక్షం ప్రత్యేకం.

ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 21: (ప్రభాతవార్త)

దసరా పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రజలు ఈ పండుగను జరుపుకున్నారు. దసరా పండుగ వచ్చిందంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో జమ్మి చెట్టుకు ప్రత్యేక ప్రాధాన్యత కనిపిస్తుంది. విజయదశమి రోజున జమ్మి వృక్షాన్ని పూజించడం, ఆ చెట్టు ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం మనకు తర తరాలుగా వస్తున్న సంప్రదాయ్నా. జమ్మి వృక్షం విశిష్టత. హిందూ సాంప్రదాయం లో జెమిని వృక్షాన్ని పవిత్రమైనదిగా భావిస్తారు. విజయ దశమి రోజున జమ్మి చెట్టు కి పూజలు నిర్వహించడం వల్ల ప్రజలందరికీ విజ్నయ, ఐశ్వర్యం, శుభం కలుగుతాయని భక్తుల విశ్వాసం. జమ్మి చెట్టు నీ



సంస్కృతంలో శమీ వృక్షం అని కూడా పిలుస్తారు. పాండవులకు జమ్మి చెట్టుతో సంబంధం. మహాభారత కథనం ప్రకారం అజ్ఞాత వాస సమయంలో పాండవులు తమ ఆయుధాలను శమీ వృక్షం పై దాచిపెట్టారు. అజ్ఞాత వ్సాస ముగిసిన అనంతరం వాటిని తిరిగి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శమీ వృక్షం ఆయుధ రక్షణకు, ధైర్యానికి, విజయానికి ప్రత్యేకంగా చరిత్రలో ప్రసిద్ధి చెందింది. అలాగే విజయదశమి రోజున శమీ వృక్షాన్ని పూజించడం ద్వారా కార్యసిద్ధి, శత్రువులపై విజయం లభిస్తాయని సాంప్రదాయ విశ్వాసం. మొత్తంగా జమ్మి వృక్షం కేవలం చెట్టు మాత్రమే కాదు. అది సాంస్కృతికి ప్రతీక, సాంప్రదాయానికి చిరునామా, ప్రకృతి పరిరక్షణకు సందేశం.

# భద్రాద్రి రామాలయంలో వైభవంగా విజయదశమి వేడుకలు

## సీతారాముల దర్శనానికి పోటెత్తిన భక్తజనం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విజయదశమి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు పర్వదినమైన విజయదశమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేపట్టారు. సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, మంగళవాయిద్యాల నడుమ పూజా



కార్యక్రమాలను భక్తిపూర్వకంగా కొనసాగించారు. అమ్మవారి కృపాకటాక్షాలు తమ కుటుంబాలపై ప్రసరించాలని, సుఖసం తోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పర్వదినాన్ని భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. దు ర్గాదేవి మహిషాసురుడిపై సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ శక్తి స్వరూపిణిని ఆరాధించడం ఈ పండుగలోని ప్రధాన ఆధ్యాత్మిక విశిష్టత. ధర్మం, సత్యం, ధైర్యం, దైవశక్తి ప్రాధాన్యాన్ని చాటిచెప్పే ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపుతుంది. శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధించిన భక్తులు, విజయదశమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామివారి దివ్యదర్శనం చేసుకుని పునీతులయ్యారు. ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రామనామ స్మరణతో భద్రాద్రి పుణ్యక్షేత్రం భక్తిభావంతో పరవశించింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు పటిష్ఠం చేయాలి

## పినపాక ఎమ్మెల్యే పాయం మణుగూరులో కాంగ్రెస్ సన్నాహక సమావేశం హాజరైన ఎంపీలు రఘురామ్ రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21:

ఖమ్మం-వరంగల్-నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సన్నాహాలను పటిష్ఠం చేయాలని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు . ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను





పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకోవాలని, పినపాక నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లను నేరుగా కలిసి వారి సమస్యలు, ఆకాంక్షలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు, ఓటు హక్కుపై అవగాహన, ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసి ప్రజలకు సుదీర్ఘ సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ



అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.

పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ యువత ఆకాంక్షలు, విద్యావంతుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ప్రచారం సాగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యువ న్యాయవాది గణేష్ ఆత్మహత్య నేడు విధులు బహిష్కర ణ

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త



రఘునాదపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన యువ న్యాయవాది తోలుపునూరి గణేష్ 27 మంగళవారం మధ్యాహ్నం తమ అమ్మమ్మ ఊరు ముదిగొండ మండలం చిన్న మండవ గ్రామంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు విషయం తెలుసుకొని తన తండ్రి దానయ్య ముదిగొండ పోలీసులకు తన కుమారుడికి .కొందరుగుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులతో పాటు ఫోన్ ద్వారా వేధిస్తున్నట్టుగా దానికి భయపడి ఆత్మహత్యకి పాల్పడ్డాడని ముదిగొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు తర్వాత వెంకటాయపాలెం గ్రామంలోగణేష్ భౌతికకాయాన్ని న్యాయవాద సంఘ అధ్యక్షుడు యడ్లపల్లి రమేష్ సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతు తక్కువ సమయంలోనే గణేష్ అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరు మనల్ని పొందారన్నారు. కార్యవర్గ సభ్యులు మరియు భారీగా న్యాయవాదులు గణేష్ బౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలిపారు నేడు న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు అధ్యక్షుడు .యడ్లపల్లి రమేష్ తెలిపారు తెలిపారు

# పినపాక లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



తల్లాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామంలో బుధవారం బతుకమ్మలకు వీడ్కోలు పలికారు గత పది రోజులు నుండి గ్రామంలో బతుకమ్మ వేడుకలు జరుపు కుంటుండగా బుధవారం మహిళలు పెద్ద ఎత్తున కోలాటం వేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ నిమజ్జనంలో పాల్గొన్నారు పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతుండగా ముగింపు రోజు ఉప సర్పంచ్ నర్వనేని స్వరూప రాణి గుర్రం కవిత నర్వనేని లక్ష్మి వేణు భారతి పోలేపల్లి కోటేశ్వరరావు ఉషారాణి నాగేశ్వరరావు పాల్గొన్నారు

# నారాయణపురంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



తల్లాడ అక్టోబర్ 21 ప్రభాతవార్త

తల్లాడపంచాయతీ శివారు నారాయణపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు నారాయణపురం నుండి మహిళలు కోలాటం ఆడుకుంటూ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో కోలాటం ఆడుకుంటూ టిఆర్ఎస్ పాటలతో చేరుకున్నారు మహిళలతో కలిసి రెడ్డెం వీర మోహన్ రెడ్డి కోలాటం ఆడారు కోలాటం కూడా సెంటర్లో ఆకర్షణగా నిలిచింది ఓవైపు బాణాసంచా కాల్చుకుంటూ యువకులు కేరింత లుకొడుతూ ప్రదర్శన లో అగ్ర భాగాన నిలిచారు ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి నారాయణరెడ్డి గోవర్ధన్ రెడ్డి నాగిరెడ్డి కిషోర్ రెడ్డి రాయుడు చిన్న కృష్ణారెడ్డి నర్సి రెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

# దసరా బోనస్ ఏదీ..? కాంట్రాక్ట్ కార్మికుల ఆగ్రహం!





## రూ.5,500 కోసం సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సీఐటీయూ మెరుపు ధర్నా

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

పండుగ వెళ్లిపోయినా బోనస్ అందలేదని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా సందర్భంగా ప్రకటించిన రూ.5,500 లాభాల బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ.. కార్మికుల ఖాతాల్లో దసరా పండుగకు ముందే జమ కావాల్సిన బోనస్ ఇప్పటికీ అందకపోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. జీఎస్టీ పేరుతో కాంట్రాక్టర్లు బోనస్ చెల్లింపులను నిలిపివేశారని ఆరోపించారు. యాజమాన్యం జోక్యం చేసుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో కార్మికులు పండుగ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు లాభాల బోనస్ ప్రకటిస్తూ.. మరోవైపు దానిని కార్మికులకు అందించడంలో జాప్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా కార్మికులకు వేతనాలు కూడా సకాలంలో అందడం లేదన్నారు. కార్మికుల సమస్యలపై యాజమాన్యం, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రంలోగా రూ.5,500 బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి. లేనిపక్షంలో సింగరేణి హెడ్ ఆఫీస్‌ను ముట్టడిస్తాం అని ఏజే రమేష్ హెచ్చరించారు. ధర్నాలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్, నాయకులు ఎన్.రమేష్, ప్రమోద్, శివ, గడల నరసింహారావు, ఎన్.ఎస్.రాజు, మహమ్మద్ నసూర్ తదితరులు పాల్గొన్నారు.




## నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు పాల్గొన్న ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్



**రుద్రంపూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రుద్రంపూర్, రామవరం, మైన్స్ రెస్క్యూ స్టేషన్ (ఎంఆర్ఎస్) పరిసరాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పాల్గొన్నారు. కొత్తగూడెం ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణతో కలిసి అన్నదాన సేవల్లో పాల్గొన్నారు. రుద్రంపూర్‌లో సలిగంటి శ్రీనివాస్, సలిగంటి బాబు ఆధ్వర్యంలో, ఎంఆర్ఎస్‌లో స్టేషన్ ఇన్‌ఛార్జ్ అనంతరామయ్య సహకారంతో అన్నదానం నిర్వహించారు. రామవరం విఠల్‌నగర్‌లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహా అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు రజాక్‌ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. దసరా సందర్భంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రజాక్ పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సింగరేణి కార్మికులు, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఐఎన్‌టీయూసీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ముత్యాలంపాడులో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

## .. మహిళల ఆటపాటలతో పండుగ సందడి.. పాల్గొన్న సర్పంచ్ కల్లూరి కిషోర్

**ములకలపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ కల్లూరి కిషోర్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. రాత్రి వేళ నిర్వహించిన వేడుకల్లో మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మహిళలకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి కిషోర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళల ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు.



మహిళలందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవడం వల్ల గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితోపాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ప్రతి ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొంటూ మహిళలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకం శాంతమ్మ, సోయం లక్ష్మి, సున్నం భద్రమ్మ, మల్లిక, మడకం స్వప్న, పొడియం నాగలక్ష్మి, కూరం కుమారి, వార్డు సభ్యురాలు పొడియం వీరనాగు, పొడియం నాగరాజు, మడకం రవి, హెచ్ఈఓ తాటి బాబురావు, కుంజా జగన్, టీఏ తాటి సత్యం, మడకం శ్రీనివాస్, తాటి ప్రవీణ్, పొడియం శ్రీను, మడకం నాగరాజు, మడివి రాంబాబు, తాటి రాజారావు, కుంజా రాంబాబు, తాటి రంగన్న, జయవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో పంట దెబ్బతింటోందని రైతు ఆవేదన. సమస్యను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి



**పాల్వంచ, అక్టోబర్ 21, ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని పునుగుల గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా తన మిర్చి పంట దెబ్బతింటోందని రైతు ధారావత్ రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం, తన పొలం గుండా వెళ్లే మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆయన తెలిపారు. లీకేజీ కారణంగా పొలంలో నీరు నిల్వ ఉండి మిర్చి పంట దెబ్బతింటోందని, వెంటనే మరమ్మతులు చేపట్టి తన పంటను కాపాడాలని రైతు విజ్ఞప్తి చేశారు.



# అనుమానాస్పదంగా గిరిజన యువకుడు మృతి

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 21(ప్రభాతవార్త):**



రైల్వే ట్రాకుపై అనుమానస్పదంగా యువకుడు మృతి చెందిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. మండలంలోని గుంపెన కే కాలనీ గ్రామ సమీపంలో రైల్వే ట్రాకుపై శాంతినగర్ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు పాయం శ్రీనివాసరావు (22) మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. గ్రామస్తుల సమాచారంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని. మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు పాయం శ్రీనివాసరావు. డిగ్రీ పూర్తి చేశాడని. ఐటీడీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న స్కిల్స్ కోర్సును నేర్చుకుంటున్నాడని. దసరా పండుగకు ఇంటికి వచ్చాడని. గ్రామస్తులు తెలిపారు.



అనుమానస్థితిలో ఉన్న మృతదేహాన్ని పోస్టుమార్టంకు రైల్వే పోలీసులు తరలించారని. శవపరీక్ష నివేదిక అనంతరం విచారణ చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని. ఎస్సై విజయసింహారెడ్డి తెలియజేశారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం..

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్మృతి పరేడ్ నిర్వహించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నేతృత్వంలో వేడుకలు జరిగాయి. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 155 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ నరేష్ కుమార్ చదివి వినిపించగా, అధికారులు పుష్పాంజలి ఘటించారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేయాలని, అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు కీలకమైనవని, అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని, అమరవీరుల ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబ సభ్యులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# దసరా వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం

## దీపావళి నాటి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం

**మధిర అక్టోబర్ 21 ప్రభాతవార్త**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం మధిర పట్టణంలో దసరా ఉత్సవాల వేడుకలలో పాల్గొన్నారు. పట్టణంలోని బంజారా కాలనీ శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆనవాయితీగా కొనసాగుతున్న శమీ పూజ కార్యక్రమానికి ఆయన తొలుత హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ మాది కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతులు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతాన్ని పలికారు. వేదమంత్రోచ్ఛారణల నడుమ సెమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు సెమీ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా అప్పారావు ప్రస్తుత కౌన్సిలర్ రంగా రూప శ్రీను నివాసానికి వెళ్లిన ఆయన అల్పాహార విందు స్వీకరించారు. అనంతరం




క్యాంపు కార్యాలయానికి చేరుకొని ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ఏఎంసీ చైర్మన్ బండారి నరసింహారావు మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు నాకి జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మిర్యాల రమణ గుప్తా నాయకులు రంగా హనుమంతరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు వివిధ విభాగాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. దీపావళికి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారంమధిర నియోజకవర్గ కేంద్రంలో ముందస్తుగా ప్రతిపాదనలు చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు పట్టణ ఇందిరమ్మ గృహ నిర్మాణాల కార్యక్రమానికి డిప్యూటీ సీఎం దీపావళి పర్వదిన సందర్భంగా శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. అదిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయం మీదుగా వైరా నదిపై బ్రిడ్జి నిర్మాణం మడుపల్లి వరకు రహదారి నిర్మాణ పనులకు అలాగే రామాలయం పునర్నిర్మాణ పనులకు మృత్యుంజయ స్వామి ఆలయం అభివృద్ధి పనులకు సంబంధించి భూమి పూజలు చేసే అవకాశం ఉంది. అలాగే పట్టణంలో నిరుపేదల కు సంబంధించి మంజూరైన 363 ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి పట్టణ పేదరిక నిర్మూలన పథకం కింద గృహ నిర్మాణాల సముదాయానికి డిప్యూటీ సీఎం దీపావళి నాడు భూమి పూజలు చేయనున్నట్లు సమాచారం.

# ఇల్లూరులో గ్రామపంచాయతీ భవన పునఃప్రారంభం

## రాజకీయాలకతీతంగా హాజరైన నాయకులు మాజీ సర్పంచులు

**మధిర అక్టోబర్ 21 ప్రభాతవార్త**

రాజకీయ వర్గ విభేదాలతో నీవూరుగప్పిన నిప్పులా ఆధిపత్యాన్ని ప్రదర్శించే నాయకులు మాజీ సర్పంచులు దసరా పర్వదినం నాడు ఒకే వేదిక పైకి వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం మండలంలో ఆసక్తికరమైన చర్చనీయాంశంగా మారింది. గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో గతంలో నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ భవనానికి పూర్తిస్థాయిలో ఆధునికరణ చేసి పునర్నిర్మించి తిరిగి దసరా నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు గా ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన గ్రామ ముఖ్య



నాయకులు జవ్వాజి రంగారావు కోట రామారావు కోట సుధారాణి తో పాటు గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఈ వేదికను పంచుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనందరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్థల దాత శిలాఫలకాన్ని మాజీ సర్పంచ్ జవ్వాజి రంగారావు (రవి) గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అతిథులుగా హాజరైన వారిని పాలకవర్గం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం జరిగే కృషిలో తమ వంతు భాగస్వామ్యం వహిస్తామని తెలిపారు. రాజకీయాలనేటివి ఎన్నికల సందర్భంలోనే ఉండాలే తప్ప గ్రామ అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలుకు విఘాతంగా మారకూడదని పేర్కొన్నారు. సర్పంచ్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలను స్వాగతిస్తున్నామని, గ్రామాన్ని అన్ని మోలిక వసతులు కల్పన దిశ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేశారు.

# తల్లాడ లో బోనాల జాతర తరలివచ్చిన బంధువులు కుటుంబ సభ్యులు

## ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**తల్లాడ అక్టోబర్ 21 ప్రభాతవా ర్త**

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో బుధవారం బోనాల జాతర కు ప్రజలు తరలివచ్చారు ఉదయం నుండి భక్తులు కుటుంబ






సభ్యులతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు అలాగే తల్లాడకు చెందిన దివంగత దగ్గుల పుల్లారెడ్డి మనవళ్లు ముని మనవళ్లు కూడా ప్రదర్శనగా తరలివచ్చారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి చెందిన ఎంపీడీవో గోపిశెట్టి సుస్మిత అలాగే తల్లాడ కు చెందిన వడ్డెర సంఘం నాయకులు మహిళలు బోనాలతో హాజరై ఆకర్షణగా నిలిచారు ఆలయ కమిటీ చైర్మన్ లగడపాటి నెహ్రూ మాధవి



ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు




## కమ్మ మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత



**మధిర అక్టోబర్ 21 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘాల సేవా సమాఖ్య ఆధ్వర్యంలో మధిర ప్రాంత కమ్మ సామాజిక వర్గంలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ కమ్మ సంఘాల సమాఖ్య భాధ్యులు తాళ్లూరి జీవన్ కుమార్ హాజరైనారు. చదువు లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కమ్మ విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు పురస్కారం అందచేశారు. ఈ కార్యక్రమం లో మధిర కాకతీయ కమ్మ సంఘంనాయకులు కరివేద వేంకటేశ్వరావు, బివిఆర్ ,గడ్డం రమేష్, గడ్డం శ్రీను, చెరుకూ రి నాగార్జున, ఎల్ఎమ్ ఎల్ శ్రీను, కోమటీడు శ్రీనివాసరావు,వాసిరెడ్డి ప్రకాశరావు, కర్నాటి కిరణ్,శ్రీనివాసరావు కౌన్సిలర్ బోడేపూడి రేవతి,బోడేపూడి వెంకటేశ్వర రావు,గడ్డం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు



**మధిర అక్టోబర్ 21 ప్రభాతవార్త**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టపద్రులు అయిన ఓటరు నమోదు ప్రక్రియకు దోహదపడేలా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృషి జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపల్లి విజయకుమార్ పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు డీ క్లస్టర్ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అర్హులైన పట్టభద్రులు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేందుకు ఎమ్మెల్సీ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదుకు ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డిగ్రీ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తదితర అవసరమైన పత్రాలతో నమోదు కేంద్రానికి రావాలని సూచించారు. నవంబర్ ఆరో తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నమోదు కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. నవంబర్ 6 పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ప్రతి పట్టభద్రుడి భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురం శెట్టి కిషోర్ సర్పంచులు సంపసాల రామకృష్ణ, పగిడిపల్లి శ్రీనివాసరావు, మువ్వా వెంకయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలకు సర్పంచ్ దంపతుల ప్రశంసలు

**బయ్యారం,ప్రభాతవార్త,అక్టోబర్21:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి,కిషన్ నాయక్ దంపతులు ప్రశంసించారు. తమ ఇద్దరు కోడళ్లకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షి త ప్రసవాలు చేయించి, ప్రభుత్వ వైద్యంపై తమ నమ్మకాన్ని చాటుకున్నారు.ప్రసవ సమయాల్లో వైద్యులు, నర్సులు ఎంతో శ్రద్ధతో వ్యవహరించి అద్భుతమైన సేవలు అందించారని వారు కొనియాడారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే శాంతి, సౌభ్రాతృత్వం





### జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించిన పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు సమాజంలో కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.





పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా బుధవారం ఖమ్మం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్, జిల్లా పోలీస్ యంత్రాంగం, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

తొలుత పోలీసు సాయుధ బలగాలు అమరవీరుల స్మృత్యర్థం పరేడ్ నిర్వహించి గార్డ్ ఆఫ్ హానర్ సమర్పించాయి. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గార్డ్ ఆఫ్ హానర్ పరేడ్‌కు ఆర్ఐ శ్రీశైలం ఇన్‌చార్జిగా వ్యవహరించారు.

దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ఈ ఏడాది ప్రాణాలు కోల్పోయిన 155 మంది పోలీసు అమరవీరుల పేర్లను ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి చదివి వినిపించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించి వారి త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సైన్యం, ప్రజా శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ రోజువారీ విధుల్లో ప్రదర్శించే నిబద్ధత, అంకితభావం, త్యాగాలే సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పునాది అని అన్నారు. జిల్లా పరిపాలన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో, ప్రగతికి తోడుగా కర్తవ్యం నిర్వహణలో ప్రజలకు రక్షణ, భద్రత, భరోసా కల్పిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి అండగా నిలుస్తూ, వారి బాధ్యతల నిర్వహణకు సహకరిస్తున్న పోలీసు కుటుంబ సభ్యుల సేవలు, వారి త్యాగాలను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గతంతో పోలిస్తే నేరాల స్వరూపం గణనీయంగా మారిందని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఇతర నూతన తరహా నేరాలు సమాజానికి సవాలుగా మారుతున్నాయని అన్నారు. ఇలాంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టి ప్రజలకు భరోసా కల్పించే దిశగా దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ అగ్రస్థానంలో నిలుస్తోందని పేర్కొన్నారు.

పోలీస్, పరిపాలనా విభాగాలు ఒకే నాణేనికి రెండు పార్శ్వాల వంటివని, ఇరు విభాగాలు పరస్పర సమన్వయంతో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలను సాధించి రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రగతి పథంలో మరింత ముందుకు సాగుతుందన్నారు.

### అమరవీరుల త్యాగాలు పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం: సీపీ

అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా బలగాల దాడిలో 10 మంది భారతీయ పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. వారి అసమాన త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

సమాజ శ్రేయస్సు, దేశ రక్షణ, భావితరాల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, ఎక్కడ ఏ సంఘటన జరిగినా పోలీసులు తక్షణమే స్పందించి ప్రజలకు రక్షణ కల్పిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో గతంలో తీవ్రవాదం కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య జీవించాల్సిన పరిస్థితులు ఉండేవని అన్నారు. పోలీసు సిబ్బంది ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతిభద్రతల పరిరక్షణకు చేసిన కృషి, త్యాగాల ఫలితంగా నేడు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. ప్రజల భద్రత, సమాజంలో శాంతి సామరస్యాల పరిరక్షణ కోసం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమరవీరులు చూపిన ధైర్యం, అంకితభావం, కర్తవ్యనిష్ఠను ఆదర్శంగా తీసుకొని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజల భద్రత కోసం మరింత నిబద్ధతతో పనిచేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏఆర్ డీసీపీలు కుమార స్వామి, విజయ బాబు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, సాంబరాజు, నర్సింహా రావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



### 6వ బెటాలియన్ చాతకొండలో ఘనంగా సంస్మరణ దినోత్సవం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని 6వ బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ అన్నారు. చాతకొండలోని 6వ బెటాలియన్ ప్రాంగణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల ధైర్యసాహసాలు, అంకితభావం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్లు పి. రంజిత్ కుమార్, జి. రామకృష్ణారెడ్డి, ఆర్ఐలు జె. లెనిన్ బాబు, జి.వి. రామారావు, కుటుంబరావు, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

# కాకర్ల-గానుగపాడు రోడ్ .. డేంజర్ జోన్ !!

**చెట్ల పొదలతో కమ్మేసిన రహదారి**

**పాలగుట్ట వద్ద పొంచి ఉన్న ప్రమాదం**

**ఇరుకైన సింగిల్‌లైన్ మార్గం**

**హెచ్చరిక బోర్డులు కరవు**

**ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ నిర్లక్ష్యం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామం నుంచి చంద్రుగొండ మండలం గానుగపాడు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల పొదలు రహదారిపైకి వాలడంతో మార్గం పూర్తిగా కమ్ముకుపోయింది. దీంతో ఈ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో తప్పించుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది.

**చెట్ల పొదలతో రహదారి కుదింపు**

కాకర్ల-గానుగపాడు మార్గం రెండు మండలాలను కలిపే ప్రధాన రహదారి కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలు నిరంతరం ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. అయితే రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్లు రహదారిని కమ్మేయడంతో వాహనదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలు సైతం సరిగా కనిపించని పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా వాహనాన్ని అదుపు చేసే ప్రయత్నంలో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**పాలగుట్ట వద్ద మరింత ప్రమాదం**





కాకర్ల నుంచి గానుగపాడు వైపు వెళ్లే మార్గంలో ముందుగా వచ్చే ఎత్తైన పాలగుట్ట ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారింది. గుట్ట అంచు నుంచి రహదారి కొనసాగుతుండటంతో వాహనదారులు ఎత్తైన మార్గంలో ప్రయాణించాల్సి వస్తోంది. కొండ పక్క నుంచి సాగే ఈ రహదారి వద్ద రోడ్డు మార్జిన్ కూడా లేకపోవడం ప్రమాద తీవ్రతను పెంచుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎదురుగా వచ్చే వాహనాలు, రహదారి పరిస్థితి స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**హెచ్చరిక బోర్డులు.. రక్షణ చర్యలు ఏవీ**

సింగిల్‌లైన్ తారు రహదారి కావడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా తగిన మార్జిన్ లేకపోవడం, ప్రమాదకర మలుపులు, ఎత్తైన ప్రాంతాల వద్ద రక్షణ చర్యలు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పాలగుట్ట వంటి ప్రమాదకర ప్రాంతాల్లో డేంజర్ జోన్, స్పీడ్ లిమిట్, హారన్ సూచనలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఇప్పటివరకు తగిన చర్యలు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు.

**తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్**

కాకర్ల-గానుగపాడు రహదారిపై పెరిగిన చెట్ల పొదలను తొలగించి రహదారికి ఇరువైపులా అవసరమైన మేరకు మార్జిన్ కల్పించాలని, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పాలగుట్ట ప్రాంతంలో రహదారి భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రెండు మండలాల ప్రజలకు కీలకమైన ఈ రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకున్న తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ఇప్పటికైనా ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చెట్ల పొదల తొలగింపు, రహదారి మార్జిన్ అభివృద్ధి, ప్రమాద సూచికల ఏర్పాటు వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామపంచాయతీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే





### గ్రామాల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### మహిళలకు 1000 చీరలు పంపిణీ చేసిన" మధుబాబు"

**సత్తుపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త**

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గంగారం, రామ గోవిందాపురం, పాకల గూడెం, గ్రామపంచాయతీలో గత తొమ్మిది రోజులుగా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు చివర రోజైన మంగళవారం విజయదశమి నాడు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయ నందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పై పంచాయితీల్లో చీకటి పడినప్పటికీ లెక్కచేయకుండా విస్తృతంగా పర్యటించి వేడుకల్లో పాల్గొన్నారు. గంగారం గ్రామంలో దాసరి వెంకటరామిరెడ్డి ( చిట్టి నాయన) రాజకుమారి దంపతులసౌజన్యంతోగ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి, ఆలోచనల మేరకు మహిళలను ఉత్సాహపరచాలని ఉద్దేశంతో పంచాయితీల్లోని బతుకమ్మ ఆడిన మహిళలు వెయ్యి మందికి ఉచితంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద దంపతుల చేతులమీదుగా మంగళవారం రాత్రి చీరలు పంపిణీ చేశారు.



గంగారం గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కామాక్షమ్మ దేవాలయం వద్ద, జలగం నగర్, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున హాజరు కాగా వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరై బతుకమ్మ ఆట పాటలతో ఆడి పాడి చిందులు చేశారు. రాత్రి చీకటి పడినప్పటికీ ఎమ్మెల్యే దంపతులు లెక్కలేకుండా పై పంచాయతీ ల లోపలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమాల లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పై కార్యక్రమాల వద్ద మాట్లాడుతూ గ్రామంలో బతుకమ్మ కార్యక్రమాలు ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి మహిళలను కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా కృషి చేసి ఆడి పాడిన మహిళలకు దాసరి మధుమోహన్ రెడ్డి ఉచితంగా చీరలో పంపిణీ చేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులుఅభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాకర్ల రేవతి, మందపాటి మోనిక నరేందర్ రెడ్డి, ధారావతు సునీత కృష్ణ, ఉప సర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాసు, మండల కాంగ్రెస్ పార్టీ, గ్రామ శాఖ, అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కరాటే రమేష్, బండారు మారేశ్వరావు, జల్లిపల్లి వాసుదేవరావు, కొండపల్లి మహేష్, రాచ మల్ల, నాగేంద్రరావు, కోటమర్తి జవహర్లాల్, గుమ్మల్ల అప్పారావు, మలిశెట్టి శ్రీనివాసరావు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పెద్దమ్మతల్లి ఆలయానికి కొత్త పాలకవర్గం ఎప్పుడూ?

### ఐదు నెలలుగా పెండింగ్‌లో పాలకవర్గ నియామకం

### గత నియామకం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం

### చైర్మన్ పదవి కోసం అప్పట్లో తీవ్ర పోటీ

**పాల్వంచ,అక్టోబర్ 21 (ప్రభాతవార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి ఆలయం)కు కొత్త పాలకవర్గం నియామకం ఇప్పటికీ జరగకపోవడం భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది.పాలకవర్గం పదవీకాలం ముగిసి సుమారు ఐదు నెలలు గడిచినా కొత్త కమిటీ ఏర్పాటు కాకపోవడంతో ఆలయ పరిపాలనపై భక్తులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు.దసరా శరన్నవరాత్రి వంటి ప్రధాన ఉత్సవాలు కూడా శాశ్వత పాలకవర్గం లేకుండానే నిర్వహించబడటం గమనార్హం.దీంతో ఆలయ అభివృద్ధి పనులు,భవిష్యత్ కార్యాచరణ,పరిపాలన వ్యవహారాలపై భక్తుల్లో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కొత్త పాలకవర్గం నియామకం కోసం ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ,నియామకాలు ఆలస్యం కావడంతో త్వరలోనే కొత్త కమిటీని ప్రకటించాలని భక్తులు కోరుతున్నారు.పూర్తి స్థాయి పాలకవర్గం ఏర్పాటైతే ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావడంతో పాటు పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని వారు



అభిప్రాయపడుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఈ దేవస్థానానికి కొత్త పాలకవర్గం ఎప్పుడు నియమితులవుతుందనే అంశంపై భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అమ్మవారి సేవలు,ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కొనసాగేందుకు ప్రభుత్వం త్వరితగతిన పాలకవర్గాన్ని నియమించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**గత పాలకవర్గం నియామకం సమయంలో తీవ్ర పరిణామాలు:**

పెద్దమ్మతల్లి ఆలయం గత పాలకవర్గం నియామకం సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.చైర్మన్ పదవి కోసం ఆశావహులు రెండు వర్గాలుగా విడిపోయి తీవ్ర స్థాయిలో పోటీ పడినట్లు ప్రచారం జరిగింది.చైర్మన్ పదవిని తమ వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు నిర్వహించడం,పరిస్థితులు ఉద్రిక్తంగా మారిన ఘటనలు



చోటుచేసుకున్నట్లు అప్పట్లో వార్తలు వెలువడ్డాయి.ఈ పరిణామాలు రాజకీయ,సామాజిక వర్గాల్లో కూడా చర్చకు దారితీశాయి.ప్రస్తుతం కొత్త పాలకవర్గం నియామకంపై భక్తుల్లో ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో,గతంలో జరిగిన పరిణామాలు మరోసారి చర్చకు వస్తున్నాయి.

**ఈవో విజయ్ కుమార్ వివరణ:**

శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి ఆలయం)లో మాజీ పాలకవర్గం ఆధిపత్యం కొనసాగుతోందన్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) విజయ్ కుమార్ స్పష్టం చేశారు.ఆలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ అమ్మవారి భక్తులేనని,అందరికీ సమాన గౌరవం కల్పిస్తూ ఆలయ నిబంధనలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు.కొత్త పాలకవర్గం నియామకానికి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులు స్వీకరించామని,అయితే అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడంతో పరిశీలన,ఎంపిక ప్రక్రియ కొంత ఆలస్యమైందని చెప్పారు. ప్రస్తుతం నియామక ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.దసరా ఉత్సవాల సందర్భంగా చేపట్టిన పెయింటింగ్,లైటింగ్ పనులపై వచ్చిన ఆరోపణలపై స్పందిస్తూ,ఆయా పనుల టెండర్లు నిబంధనల ప్రకారమే కేటాయించామని తెలిపారు.కాంట్రాక్టుల విషయంలో మాజీ చైర్మన్ జోక్యం చేసుకున్నారన్న ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు.ఆలయ పరిపాలన పూర్తిగా నిబంధనలకు అనుగుణంగానే కొనసాగుతోందని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందిస్తున్నామని ఈవో విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# ఆనందోత్సవాలతో దసరా అభివృద్ధి పనులు ప్రశంసనీయం :ఎమ్మెల్యే పాయం

## దసరా బోనస్ చెల్లింపులు అభినందనీయం మణుగూరు ఏరియా జీయం దుర్గం రాంచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబరు 21:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో మంగళవారం రాత్రి మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో దసరా వేడుకలు ఆనందోత్సవాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ హాజరై మాట్లాడుతూ సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సాధిస్తున్న అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కీలకమని అన్నారు. సంస్థ లాభాల్లో 34 శాతం వాటా కింద రూ.596 కోట్లు కార్మికులకు



అందించడం, బోనస్, కాంట్రాక్టు కార్మికులకు చెల్లింపులు చేయడాన్ని అభినందించారు. మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగుల వారసులకు త్వరలో పెండింగ్ ఉద్యోగ పత్రాలు అందజేస్తామన్నారు. సింగరేణి సీఎస్ఆర్ కింద రూ.25 కోట్ల వ్యయంతో కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, డ్రైనేజీలు, నీటి ప్లాంట్ల వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. వేడుకల కోసం తమ వేతనాల నుంచి రూ.250 విరాళమిచ్చిన



ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి మార్గదర్శకత్వంలో సింగరేణి ముందుకు సాగుతోందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 121.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కళాకారుల నృత్య ప్రదర్శనలు, బాణాసంచా విన్యాసాలు, రావణ దహనం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత జీఎం దంపతులు



శమీపూజలో పాల్గొని పూజలు నిర్వహించిన తర్వాత ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉచిత టీ, బిస్కెట్ల స్టాల్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా దసరా పర్వదినం వేడుకలు

## వైభవోపేతంగా పింజరమడుగులో పంచ పాండవుల ఉత్సవ ఊరేగింపు

**కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త**

: కామేపల్లి మండల వ్యాప్తంగా దసరా పర్వదినం ను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో



ఆనందోత్స వంతో జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయా నికి గుర్తుగా దసరా పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తో పాటు దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు



దేవీ నవరాత్రులు జరుపుకు న్నఅనంతరం విజయదశమి కలిపి దసరా పండుగను జరుపుకున్నారు. జమ్మి చెట్టు, శమీ పూజ, ఆయుధ పూజ, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని గ్రామ



పురవీధుల్లో మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. పింజర మడుగు గ్రామంలో భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు కోలాహలంగా పండుగ వాతావరణం లో పంచ పాండవుల ఉత్సవ ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఏటా దసరా సందర్భంగా పింజర మడుగు గ్రామంలో పంచ పాండవుల ఉత్సవ ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీ. గత ఏడాది కంటే ఈ



ఏడాది ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఆదేవిధంగా రామకృష్ణాపురం, పాత లింగాల తదితర గ్రామాల్లో కూడా విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

# టేకులపల్లి లో పర్యటించిన ఎంపీ పోరిక బలరాం నాయక్

**టేకులపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

ఎంపీ పోరిక బలరాం నాయక్ టేకులపల్లి లో పర్యటించి టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ నివాసాన్ని సందర్శించారు లక్ష్మణ్ నాయక్ ఇంట్లో భోజనం చేశారు కుటుంబ సభ్యులు ఎంపీ బలరాం నాయక్ సాలువాతో ఘనంగా సత్కరించారు ఈ విషయం తెలుసుకున్న వెంకయ్య తండా వాసులు ప్రమాదంలో గాయపడి 80 కాలిన గాయాలతో





హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న బాధితులను మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని ఎంపీ బలరాం నాయక్ ని కోరారు మానవత్వంతో స్పందించి బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ బలరాం నాయక్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రెడ్యానాయక్, దేవా నాయక్, జగన్ నాయక్, ఇస్లావత్ సాయి, రవి, బాలు, చాంప్ల, చంద్రు, లక్ పతి, శీను, బిమ్ము, గణేష్ పాల్గొన్నారు




## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తోలెం కళ్యాణి.

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 21.**



బూర్గంపాడు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పొట్లపల్లి మాజీ సర్పంచ్ తోలెం కళ్యాణి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా తోలేం కళ్యాణి స్థానిక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన మార్కెట్ చైర్మన్ తోలెం కళ్యాణిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## సమష్టి కృషితోనే లక్ష్య సాధన సాధ్యం

### మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ





**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు 202627 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 122.10 లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులతో పాటు సిబ్బంది సమష్టి కృషితో పనిచేయాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించి, ఇంచార్జ్ జీఎం డి. వెంకట రామారావు, ఏరియా అధికారులతో కలిసి కేసీహెచ్ పీ, పీకేఓసీ2 గనులను సందర్శించి క్రషర్ పనితీరు, బొగ్గు ప్రాసెసింగ్, నాణ్యతా ప్రమాణాలు, వెలికితీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వార్షిక లక్ష్యంలో భాగంగా రోజుకు 40,000 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించేలా పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. గనులలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా డీవాటరింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ ఎర్త్ మూవింగ్ యంత్రాల లభ్యతను పెంచుతూ, యంత్రాల పని గంటలను రోజుకు 16 గంటలకు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్పత్తి సాధనతో పాటు బొగ్గు నాణ్యత కాపాడటం, కార్మికుల రక్షణ ప్రమాణాలను పాటించడంలో ఎలాంటి రాజీ పడకూడదని అన్నారు. ఈ పర్యటనలో ఏరియా ఇంజినీర్ వి. మదన్ నాయక్, డీజీఎం ఆర్.ఎస్. గౌడే, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో ఆయుధ పూ

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 21:**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే ఆయుధాలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని, ప్రజల రక్షణే తమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఐ పాటి నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, రవుఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మూడు నెలల్లోనే మసివాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి**
**రూ.4.21 కోట్లతో మినీ స్టేడియం.**
**. రూ.1.43 కోట్లతో పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రారంభం**

ఇల్లందు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస





రెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేరుస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన నిర్మాణాలను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు ఇల్లందులో రూ.1.49 కోట్లతో నిర్మించనున్న నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. జేకే కాలనీలో రూ.4.21 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించి, అక్కడ ఏర్పాటు చేసిన జిమ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ తదితర క్రీడా సదుపాయాలను పరిశీలించారు. క్రీడాకారులతో కలిసి జిమ్, వాలీబాల్, షటిల్ ఆడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో రూ.1.43 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు. మేడికుంట-రామచంద్రపురం రహదారిపై రూ.6 కోట్లతో నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. తిలక్‌నగర్‌లో రూ.40 లక్షలతో నిర్మించిన ఎనిమిది ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో అభివృద్ధిని చూపిస్తోందని అన్నారు. మసివాగుపై రూ.6 కోట్లతో నిర్మించిన హైలెవల్ బ్రిడ్జికి మూడు నెలల క్రితం శంకుస్థాపన చేసి, పనులు పూర్తి చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇప్పటికే రెండు విడతల్లో ఇళ్లను మంజూరు చేశామని, మరో రెండు విడతల్లో అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఇల్లందు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనుల అమలుకు ప్రభుత్వం



కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని వెల్లడించారు. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి సావేరామ్, జిల్లా క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సందీప్, తహసీల్దార్ ఖాసీం, ఎంపీడీవో ధన్‌సింగ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## టిప్పర్ డ్రైవర్లు, క్లీనర్లకు యూనిఫాంల పంపిణీ



టేకులపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

టిప్పర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టిప్పర్ లారీ డ్రైవర్లు, క్లీనర్లకు యూనిఫాంలు పంపిణీ చేశారు. టేకులపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై కార్మికులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల అవసరాలను గుర్తించి వారికి యూనిఫాంలు పంపిణీ చేయడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, టిప్పర్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు, చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి అరవ వెంకట్ టేకులపల్లి ఎస్సై తిరుపతి, బోడ మంగీలాల్, డ్రైవర్ యూనియన్ నాయకులు పాయం వెంకన్న, యాకూబ్ షావలి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ విజయదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ అపరాజిత దేవిగా..శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారంలో దివ్యదర్శనం..**
**అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు..**
**భక్తిశ్రద్ధలతో జమ్మి పూజలు..**
**పాలపిట్ట దర్శనంతో విజయ దశమి వేడుకలు.**

ఏన్కూరు, అక్టోబర్ 21, ప్రభాత వార్త:

మండలవ్యాప్తంగా శ్రీ విజయదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో..ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ముగిశా యి.అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజులపాటు నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా..చివరి రోజు విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు..హోమాలు..అమ్మవారి ఊరేగింపులు..జమ్మి పూజలు వై భవంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చె ల్లించుకున్నారు.మండలంలోని తి వ మ్మా రా వు పే ట . . రా య ం వ మా దా ర ం . . తా నా తా క్క లింగన్నపేట..నాచారం..ఏన్కూరు గ్రా మాల్లో శ్రీ విజయదుర్గాదేవి ఉత్సవాలు విశేషంగా జరిగాయి.ఏన్కూరులోని శ్రీ సీతారామచంద్రస్వామి కోదండ రా మాలయం ప్రాంగణం..డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణం..చెరువు కట్ట బజార్‌లోని దక్షిణముఖ భక్తాంజనేయస్వామి ఆలయ ప్రాంగణాల్లో అందంగా అలంకరించిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రతిరోజూ విశేష పూజలు నిర్వహించారు.విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి రూ పాన్ని తలపించేలా అమ్మవారిని వివిధ అలంకారాల్లో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.శ్రీ అపరాజి త దేవిగా..శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారం : శరన్నవరాత్రి ఉత్సవాల చివరి రోజున అమ్మవారిని శ్రీ అపరాజి త దేవిగా..శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో సర్వాంగసుందరంగా అలంకరించారు.ఈ సందర్భంగా సామ్రాజ్య ప ట్టాభిషేక కార్యక్రమాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించారు.ప్రత్యేక పుష్పాలంకరణలు..దీపాల వెలుగులు..మంగళ వా యిద్యాల నడుమ అమ్మవారి మండపాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.అమ్మవారి దివ్యమంగళ స్వ రూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.ఉత్సవాల్లో భాగంగా వేద పండితులు..అర్చ కుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య దుర్గా హోమం..మహా పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను శాస్త్రో క్తంగా నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశా రు.కుటుంబసభ్యుల ఆయురారోగ్యాలు..సుఖసంతోషాలు..గ్రామాల సుభిక్షం కలగాలని భక్తులు అమ్మవారిని ప్రా ర్థించారు..అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు : సాయంత్రం అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరిం చిన వాహనాలపై ఉంచి గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.మంగళ వాయిద్యాలు..భక్తుల జయజయధ్వానాలు.. అమ్మవారి నామస్మరణలతో ఊరేగింపు వైభవంగా సాగింది.యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నృ త్యాలు చేయగా..మహిళలు కోలాటాలతో వేడుకల్లో పాల్గొన్నారు.చిన్నాపెద్దా తేడా లేకుండా గ్రామస్తులంతా ఉత్స వాల్లో భాగస్వాములై పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.అమ్మవారిని దర్శించుకునేం దుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది.తొమ్మిది రోజులపాటు నిర్వహిం చిన పూజలు..అలంకారాలు..ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విజయదశమి వేడుకలతో సంపూర్ణత చేకూరింది.భక్తిశ్రద్ధ లతో జమ్మి పూజలు:విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిమ్మారావుపేట..రాయమాదారం..నాచారం.. తూతక్కలింగన్నపేట..ఏన్కూరు తదితర గ్రామాల్లో జమ్మి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గ్రామాల శివారు ప్రాంతాల్లోని జమ్మి చెట్ల వద్దకు గ్రామస్తులు కుటుంబసమేతంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.జమ్మి ఆకుల ను బంగారానికి ప్రతీకగా భావించి పరస్పరం పంచుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.వే ద పండితుల ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి..శమీ వృక్ష మహిమను తెలియజేసే శ్లోకాలను పఠిం చారు."శమీ శమయతే పాపం..శమీ శత్రు వినాశనీ..అర్జునస్య ధనుర్ధారీ..రామస్య ప్రియదర్శినీ"అనే శమీ శ్లోకాన్ని స్మరిస్తూ భక్తులు పూజలు చేశారు.తమ గోత్రనామాలు..కుటుంబసభ్యుల



పేర్లు..మనసులోని కోరికలను కాగితాల పై రాసి జమ్మి వృక్షానికి కట్టారు.వేద పండితుల ఆశీర్వచనాలు పొందుతూ తమ కుటుంబాలకు సుఖసంతోషాలు.. ఐశ్వర్యం..విజయాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జమ్మి పూజలు గ్రామీణ సంప్రదాయాలు..ఆధ్యా త్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచాయి.పాలపిట్ట దర్శనంతో విజయదశమి సందడి :విజయ దశమి సందర్భంగా పా లపిట్ట దర్శనానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.దసరా పర్వదినాన పాలపిట్టను దర్శించుకోవడం శుభప్రద మని భావించే సంప్రదాయం తెలుగు ప్రజల్లో ఎంతోకాలంగా కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో జమ్మి పూజలు..పాల పిట్ట దర్శనం.. పరస్పరం జమ్మి ఆకులను పంచుకోవడం వంటి సంప్రదాయాలతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొం ది.గోదావరిలో అమ్మవారి విగ్రహాల నిమజ్జనం : శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం అమ్మవారి విగ్రహాల ను భద్రాచలానికి తీసుకువెళ్లి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.దీంతో పది రోజులపాటు భక్తులను ఆధ్యాత్మిక భ క్తిలో ముంచెత్తిన శ్రీ విజయదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముగింపు పలికారు.మొత్తంగా ఏన్కూరు మండల ము లోదసరా ఉత్సవాలు భక్తి..సంప్రదాయం..ఐకమత్యం కలగలిపిన ఆధ్యాత్మిక వేడుకలుగా నిలిచాయి.అమ్మవా రి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు..ఆయురారోగ్యాలు..సిరిసంపదలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన మల్కారం నాయకులు



**దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండలంలోని మల్కారం నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మంత్రి నివాసం గండుగులపల్లిలో కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ విజయదశమి పర్వదినాన ప్రజలందరూ ఆయురారోగ్యా తో వర్థిల్లాలని ఆకాంక్షించారు. దసరా పండుగ జీవితాల్లో సంతోషం, శాంతి సౌభాగ్యాలను నింపాలని, పాడిపంటలో కళ కళ లాడాలని, రైతన్న శుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ కునుసోత్ రూప్‌సింగ్, సత్తిబాబు, బత్తుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన




**దమ్మపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన స్వగ్రామమైన గండుగులపల్లిలో విజయదశమి వేడుకలను పురస్కరించుకొని ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో ప్రముఖ సిద్ధాంతి విజయమారుతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జమ్మిచెట్టు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటారు. అదేవిధంగా పసుమర్తి అబ్బూస్ నూతనంగా ఏర్పాటు చేసిన లాడ్జిని ప్రారంభించారు. అనంతరం ఆర్కే మెడికల్ స్టోర్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిన్నశెట్టి గోపి గారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్, కే వి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, మాజీ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, యర్రా వసంతరావు, అన్నవరపు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గ ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన తుమ్మల

**దమ్మపేట, ప్రభాతవార్త:**



పట్టణంలో నూతనంగా నిర్మించిన విజయ దుర్గా ఫంక్షన్ హాల్ ను విజయ దశమి రోజున ప్రారంభించాలని మంత్రి తుమ్మలను కోరగా బుధవారం దమ్మపేట పట్టణంలో నూతన విజయదుర్గ ఫంక్షన్ హాలు మంత్రి తుమ్మల సందర్శించారు. ఫంక్షన్ హాల్ యాజమాన్యం కక్కిరాల దుర్గాప్రసాద్ కి మంత్రి తుమ్మల తనశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ దుర్గ ఫంక్షన్ హాల్ యాజమాన్యం, దమ్మపేట మండల కాంగ్రెస్ అద్యక్షులు కక్కిరాల రమేష్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను, కక్కిరాల తాతారావు, దుర్గాప్రసాదు, శివకిష్ణ, విజయదుర్గ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో వారు మాట్లాడగా ఈ సమావేశానికి ఉమ్మడి నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హాజరయ్యారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతూ పట్టభద్ర ఓటర్లను కలుసుకోవాలని సూచించారు. అభ్యర్థి లక్ష్యాలు, పార్టీ విధానాలను ఓటర్లకు వివరించి మద్దతు కూడగట్టేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్ర ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలనిసూచించారు. అన్ని విభాగాల నాయకులు ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్ర ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని తన లక్ష్యాలను వివరించాలని కోరారు. ఈ సమావేశంలె నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎనఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఇతర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలి



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 6 ప్రకారం కనీస వేతనాలను అన్ని రంగాల యాజమాన్యాలు అమలు చేయాలని ఈనెల 25న ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. బుధవారం స్థానిక హమాలి అడ్డ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులు కార్మిక సంక్షేమం బిజెపి వైఖరనే కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు అశాస్త్రీయ పద్ధతిలో ఉన్నాయని వాటిని పునాసమీక్షించి, పెరిగే ధరల అనుగుణంగా రూ.42 వేల రూపాయలు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మురహరి రఘు, రమేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి లోని హరితవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

పచ్చదనం పరిశుభ్రతతోనే పల్లెల నుండి పట్టణాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఆ దిశగా అభివృద్ధిలో ముందుకు సాగేందుకు కృషి చేస్తున్నారని అశ్వారావుపేట శాసనసభ్యులు జరి ఆదినారాయణ వ్యక్తం చేశారు. బుధవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన హరితవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట అశ్వారావుపేట పట్టణాన్ని సుందరవదనంగా తీర్చిదిద్దటంలో తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టేందుకు కృషి చేయాలని వాటి కార్యకర్తలకు కౌన్సిలర్లకు పిలుపునిచ్చారు. రహదారులు అభివృద్ధితోనే ఆ గ్రామాలు పట్టణాలు అభివృద్ధిలో ఉండుటాయని ఆ దిశగా రహదారుల అభివృద్ధి చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని మోదీపై అనుచిత చర్యలు.. కేసు నమోదు చేయాలి



**దమ్మపేట రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

ప్రధాని నరేంద్ర మోదీని రావణాసురుడితో పోలుస్తూ ఆయన ప్రతిమను దహనం చేసిన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు తంబళ్ల రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు దమ్మపేట ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తంబళ్ల రవి మాట్లాడుతూ ఇలాంటి చర్యలు సమంజసం కాదని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దారా నాగేశ్వరరావు, ఎస్కే బాజీ, సొరకాయల సీతారాములు, సోయం వెంకటేష్ పాల్గొన్నారు.

## విజయదశమి నుంచి గాయత్రీ తపోభూమ్మిగా నామకరణం

### సూక్ష్మరూప గురువుల అనుగ్రహంతో నూతన నామకరణం

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 21 ప్రభాత వార్త :**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నుంచి ˇగాయత్రీ తపోభూమ్మిగా నామకరణం చేసినట్లు గాయత్రి ఆశ్రమం నిర్వాహకులు ప్రేమ్ సుస్థిర మూర్తి జి తెలిపారు. సూక్ష్మరూప గురువుల అనుగ్రహంతో ఈ నూతన నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావనతో, గురువుల ఆశీస్సులతో ఈ నామకరణం చేయడం విశేషమని తెలిపారు. విజయదశమి శుభదినం నుంచిˇగాయత్రీ తపోభూమ్మిగా పిలవబడనున్న ఈ ప్రదేశం ఆధ్యాత్మిక సాధనకు, గాయత్రీ ఉపాసనకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. గురువుల అనుగ్రహంతో ఆధ్యాత్మిక చింతన, ధ్యానం, సాధన మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

పట్టణంలో అశ్వారావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. టివిఎస్ షోరూమ్, ఆదిత్య చిన్న పిల్లల ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ సేవలను అభినందించిన జారె క్లబ్‌కి కావల్సిన వసతులు, భవనానికి కావల్సిన స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కాగా సుమారు 200 మంది కంటి పరీక్షలు చేసుకోగా వారిలో 30 మంది వరకు కంటి ఆపరేషన్ కు గుర్తించగా వారిని అశ్వారావుపేట లైన్స్ క్లబ్ వారు వైరా కంటి ఆసుపత్రికి ఈనెల 24వ తారీఖున పంపించి ఆపరేషన్ నిర్వహించనున్నారు. శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరేంద్రబాబు లక్కినేని, సెక్రటరీ బలమూరి సూర్యారావు, ట్రెజరర్ జూపల్లి బ్రహ్మారావు, యూఎస్ ప్రకాష్ రావు, కోటగిరి మోహన్ రావు, కొఠారి చలపతిరావు, కంచర్ల రామారావు, చీమకుర్తి వెంకటేశ్వరరావు, చక్రం, సుబ్బారావు, కంచర్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర

## మూడవ రోజు ఘనంగా కొనసాగిన జాత ర

**కారేపల్లి అక్టోబర్ 21(ప్రభాతవార్త):**

దసరా సందర్భంగా సింగరేణి మండలం ఉసిరికాయల పల్లిలో కొలువై ఉన్న కోట మైసమ్మ





తల్లి దేవాలయం వద్దప్రారంభమైన జాతర, రెండవ రోజు బుధవారం ఘనంగా కొనసాగింది జాతరకు భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ కట్టారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది.తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ప్రతి ఏటా ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి, కోట మైసమ్మ తల్లిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. అదేవిధంగా ఈ సంవత్సరం జాతర ప్రారంభమైన మంగళవారం నుండి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనాల పూజలకు ఈ దేవాలయం ప్రసిద్ధి చెందింది. రాత్రింబవళ్ల కొనసాగే ఈ జాతరలో వేలాది మంది భక్తులు ఇప్పటికే తమ వాహనాలకు పూజలు చేయించారు. జాతరకు వచ్చిన యువతీ యువకులు, పిల్లలు, జాతర అంతా కలియ తిరుగుతూ, రకరకాల దుకాణాలలో తమకు నచ్చిన బూరలు వంటి వాటిని కొనుగోలు చేస్తూ, సరదాగా బూరెలు ఊదుకుంటూ ,జాతరలో ఏర్పాటుచేసిన రంగులరాట్నాలపై కూర్చుని, సరదాగా తిరుగుతూ సంతోషంతో జాలీగా గడిపారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ, జాతర ఇంకా నాలుగు రోజులు పాటు కొనసాగుతుందని,



జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ ను నావత్ సాగర్ కారేపల్లి ఎస్ ఐ బైరు గోపి లు భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# దుర్గామాత అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

## దుర్గామాత మండపం వద్ద మహా చండీ హోమం... ఆటపాటలతో కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు.. ఘనంగా నిమజ్జనం..

**. కారేపల్లి,అక్టోబర్ 21 ప్రభాతవా ర్త**

కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గామాత మండపం వద్ద మహా చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు





దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనకదుర్గ అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ఊరేగింపులో భక్తులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణతో బీసీ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఊరేగింపులో మహిళలు, యువకులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు.జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు,మహా చండీ హోమం,బాలికల అమ్మవారి అవతారంలో నృత్యాలు,అమ్మవారి నిమజ్జన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# వైభవంగా పూర్ణాహుతితో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

## భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు పూజలు ఆకట్టుకున్న పండుగ శోభాయాత్ర

**కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

గత తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి.కామేపల్లి లో గురు మందిరం,ఎంపీ సెంటర్ లో,రామకృష్ణాపురం సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి ఆలయా ల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక





మండపాలలో దుర్గామా త విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు 9 రూపాలుగా అలంకరించి ప్రత్యేక పూజలు,అభిషే కాలు,హోమాలు జరుపుకు న్నారు.ఉదయం సాయం త్రం వేళల్లో అనేక మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించుకు న్నారు.ఈ సందర్భంగా దేవి విశిష్టతలను అర్చకులు భ క్తులకు వివరించారు.విద్యా ర్థులతో సరస్వతి పూజ, ఆయుధ పూజ,వాహన పూజలు తో పాటు రావణా సురుడు సంహారం నిర్వ హించారు.ఈ సందర్భంగా నిత్యం హనుమాన్ చాలీసా పారాయణం,భగవన్నామ సంకీర్తనలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య పూర్ణాహుతితో ముగి శాయి.అనంతరం సాంప్రదా య నృత్యాలతో, కోలాటాల మధ్య విగ్రహాలను కృష్ణా జలాలలో నిమజ్జనం చేసేందుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాల్లో భక్త మండ లి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,మహంకాళి రామ నరసయ్య,దమ్మాలపాటి శివాజీ,రఘు,వినయ్, కుమార్, కోటగిరి రాము, నాగు బండి హనుమంత రావు,నాగేష్,రవి,డాక్టర్ పూజల శివకృష్ణ,మోసం యుగంధర్,గాదె సత్యనారా యణ,సతీష్,నవీన్,సాయి, స్వర్ణ కుమార్,తోట రాము, రామకృష్ణ,గోవర్ధన్ సాగర్,



అజ్మీర రమేష్, కేశ గాని శ్రీనివాస్, ఉపేందర్,మంజు నాథ్,రేవంత్,రమాకాంత్, ఏ.తిరుపతయ్య తదితరు లు పాల్గొన్నారు.




## వృద్ధులకు పోలీసులు పండ్ల పంపిణీ



**వైరా టౌన్ అక్టోబర్ 21 (ప్రభాతవార్త)**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని. వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు పండ్లు పంపిణీ చేశారు. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వం, ప్రేమ, ఆప్యాయతతో వ్యవహరించాలని, ఆపన్నులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం లో గొల్లపూడి సర్పంచ్ మేడూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ నూతన కార్యదర్శి

**వైరా టౌన్ అక్టోబర్ 21 (ప్రభాతవార్త)**



వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి ఈ. నరేష్ కుమార్ బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర గంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు తో కలిసి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఈ. నరేష్ కుమార్ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని శాలువాలతో సత్కరించి గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేష్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరు కావాలి

**కామేపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల పరిధిలో ని కామేపల్లి,పాత లింగాల రైతు వేదికలలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వర కు రైతు నేస్తం వీడియో కా న్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఏవో బి.తారా దేవి బుధవా రం తెలిపారు.ఎల్ నినో ప్రభావం,వాతావరణం,వర్షపాతం పరిస్థితి, భూగర్భ జలాల స్థాయిలు,ఎరువుల సమతుల్య వినియోగం, ప్రకృతి వ్యవసాయం, పత్తి కనీస మద్దతు ధర కొనుగో లు, మామిడి పూత,కాయ ల నిర్వహణపై శాస్త్రవేత్తలు , వ్యవసాయ ఉన్నతాధికా రులు ప్రత్యక్ష ప్రసారం ద్వా రా రైతు నేస్తం కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ కు రైతులు, ప్రజా ప్రతినిధు లు, రైతు సంఘాల ప్రతిని ధులు హాజరు కావాలని ఆమె కోరారు.ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యమన్నారు. వ్యవసాయ అభివృద్ధియే ధ్యేయంగా కాన్ఫరెన్స్ నిర్వ హిస్తున్నట్లు వెల్లడించారు.

# అయ్యప్ప భక్తులకు సేవ చేయడంఆ భగవంతుడికి సేవ చేసినట్లే

### భక్తితో పాటు సేవాభావాన్ని చాటుకుంటున్న చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ఔదార్యం

కల్లూరు, అక్టోబర్ 21,ప్రభాతవా ర్త

అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టిన భక్తులకు సేవ చేయడం ఆ భగవంతుడికి సేవ చేసినట్లేనని భావిస్తూ,చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ పరిధి రావికంపాడు గ్రామానికి చెందిన రామారావు అయ్యప్ప దీక్ష చేపట్టడంతో పాటు, దీక్షలో ఉన్న 80 మంది స్వాములకు తన స్వగృహంలో నిత్యం అల్పాహారం, భిక్ష ఏర్పాటు చేస్తూ, గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అయ్యప్ప దీక్షలో భాగంగా నియమ నిష్ఠలతో పూజలు నిర్వహిస్తున్న స్వాములకు ఎలాంటి ఇబ్బందులు



కలగకూడదనే సంకల్పంతో రామారావు ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిరోజూ స్వాములకు అవసరమైన అల్పాహారం, భోజనాన్ని తన సొంత ఖర్చులతో సమకూరుస్తూ భక్తి భావాన్ని సేవా మార్గంలో చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన బియ్యం, కూరగాయలు, ఇతర వంట సామగ్రిని సైతం తన సొంత పైకం తోనే కొనుగోలు చేస్తున్నారు. వంటలు తయారు చేసే వంట మనిషితో పాటు సహాయకులకు కూడా తన స్వంత ఖర్చులతో పారితోషికం అందిస్తూ, అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అయ్యప్ప స్వాముల సేవను ఒక బాధ్యతగా కాకుండా, స్వామివారి అనుగ్రహంతో లభించిన భాగ్యంగా భావిస్తున్న రామారావు సేవానిరతిని గ్రామస్థులు, దీక్షలో ఉన్న స్వాములు ప్రశంసిస్తున్నారు. భక్తి అంటే కేవలం పూజలు, దీక్షలకే పరిమితం కాకుండా తోటి భక్తులకు సేవ చేయడంలోనూ ఉందని ఆయన ఆచరణలో చూపిస్తున్నారు. అన్నదానమే మహాదానం.. సేవే నిజమైన భక్తి! అయ్యప్ప స్వాముల పట్ల భక్తి, తోటి భక్తుల పట్ల ఆప్యాయత, సేవ చేయాలనే తపన కలగలిపి పాలెపు రామారావు చేపడుతున్న ఈ అన్నసంతర్పణ కార్యక్రమం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. స్వాములకు ఆహారం అందించడంలోనే అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉన్నాయని భావిస్తూ ఆయన చేస్తున్న సేవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# సత్తుపల్లిలో పర్యటించిన ఇద్దరు మంత్రులు....

### ఆలయాల్లో పూజలు చేసిన మంత్రులు తుమ్మల, పొంగులేటి...

సత్తుపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా విజయదశమి పండుగ పర్వదినం నాడు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు మంగళవారం సత్తుపల్లిలో పర్యటించారు. పట్టణంలోని జెవిఆర్ పార్కు సమీపంలో పెద్దవంతం వద్ద శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వద్ద దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆలయ అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి దంపతులు వాణిలు ఆధ్వర్యంలో జరుగుతున్న శత చండి సహిత నవదుర్గ వనదుర్గ మహాయాగం కార్యక్రమం చివర రోజైన మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సతీమణి భ్రమరాంబ లు హాజరుకాగా వారికి సాదరంగా ఆలయ మర్యాదలతో అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి దంపతులు స్వాగతం పలికి వారితో ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారి దివ్య



అనుగ్రహంతో లోక క్షేమం సర్వే జన శ్రేయస్ కోసం జరుగుతున్న ఈ మహా యాగం వల్ల అమ్మవారు నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలను అందర్నీ చల్లగా చూడాలని మంత్రి తుమ్మల ప్రార్థించారు. అనంతరం కాకర్లపల్లి రోడ్ లోని డాక్టర్ వినీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన శస్త్ర ఆస్పటల్ ను మంత్రి తుమ్మనాగేశ్వరరావు ప్రారంభించారు. మండల పరిధిలోని రేజర్ల గుట్ట వద్ద వేంచేసి ఉన్న శ్రీ నాగమల్లేశ్వరరావు స్వామి దేవాలయంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయదశమి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా



దయానంద విజయకుమార్ ల ఆధ్వర్యంలో హాజరై స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి పొంగులేటి కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ భీమిరెడ్డి అరుణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికి మంత్రిచే పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు గాది చెన్నారావు, మహమ్మద్ కమల్ పాషా, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ విజయదుర్గా అయ్యప్పస్వామి ఆలయ IIవ వార్షికోత్సవం...

### భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం....

సత్తుపల్లి అక్టోబర్ 21 ప్రభాత వా ర్త

సత్తుపల్లిపట్టణంలోని రాజీవ్నగర్ లోకొలువుదీరిన శ్రీవిజయ దుర్గాఅయ్యప్పస్వామి దేవాలయ 11వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తాటిపర్తి వీరబ్రహ్మాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో అయ్యప్ప స్వామి, దుర్గామాతలకు నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి.వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున దుర్గమ్మవారికి, అయ్యప్ప స్వామికి నవనీత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేపట్టారు. నారాయణ సేవలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. రాత్రినిర్వహించినఅయ్యప్ప స్వామి



పదునెట్టాంబడి పూజ, దుర్గామాత పడిపూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రెండు పూజలు ఏకకాలంలో అత్యంత వైభవంగా జరగడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది. దీపాల వెలుగులు, భక్తుల అయ్యప్ప నామస్మరణలు, అమ్మవారి భజనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. సత్తుపల్లి పట్టణంలోని 22 వార్డుల నుంచి భక్తులు భారీగా హాజరుకావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్వామివార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు చల్లగుళ్ల నర్సింహారావు, తుమ్మూరు వెంకటరెడ్డి, పొండ్రీ పాపారావు, ఆర్.వి.ఆర్., శ్రీకాంత్, అయ్యప్ప, సురేష్, కృష్ణారావు, అబ్దుల్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## బాధితుల కుటుంబానికి ఆర్థిక సహాయం





కల్లూరు, అక్టోబర్ 21,ప్రభాతవా ర్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ చెందిన ఖమ్మంపాటి నరసింహారావు, గండు సత్యం కుటుంబాలకు మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల కాలంలో గోపాలకుంట లో ఒక ఇంటి వద్ద తాపీ పని చేస్తూ పరంజీలపై పనిచేస్తుండగా కర్ర విరిగి కింద పడటంతో వారిద్దరికీ రెండు కాళ్లు విరగడం జరిగింది. కడు పేదరికంలో ఉండి ఇబ్బందులు పడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పనిచేస్తేనే కుటున్బ గడిచే పరిస్థితులు, కుటుంబ యజమాని మూలనపడటంతో వారు పడుతున్న ఇబ్బందులను గురించి తెలుసుకున్న మాజీ వార్డు సభ్యులు నెంబర్ వెంకట్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. గతంలో తాను కూడా ఇలా ఇబ్బందులు పడి ఆరు నెలలు మంచం మీద ఉన్నానని ఆ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో నాకు తెలుసు అని అన్నారు. వారిని ఆదుకునేందుకు తన వంతు సహాయముగా ఒక్కొక్కరికి 5 వేలు చొప్పున 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వారి యొక్క ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకొని క్షేమంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తగినంత సహాయం చేసి ప్రతి ఒక్కరు వారి కుటుంబాలకు అండగా ఉండాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు, మోదుగు రమేష్, తేలపుట్ట శ్రీనివాసరావు, కొత్తపల్లి వంశీ పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా చండీ యాగం

కల్లూరు, అక్టోబర్ 21,ప్రభాతవా ర్త





కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వీరబ్రహ్మేంద్ర నగర్ కాలనీలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం భక్తిశ్రద్ధలతో చండీ యాగం నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహారావు, కౌన్సిలర్లు జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, బీరవెల్లి మాధవ్, ఏనుగు సత్యం బాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, పాప బత్తిని నగేష్, నోటి కృష్ణారెడ్డి, పరిమి భరత్, బొల్లం ఉపేందర్, తోట సుబ్బారావు, మట్టా రామకృష్ణ,జంగం నరసింహారావు, మేకల సాంబశివరావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి సన్నిధిలో అన్నదానం

కల్లూరు, అక్టోబర్ 21,ప్రభాతవా ర్త

కల్లూరు మధిర రోడ్డులోగల దుర్గమ్మ తల్లి సన్నిధిలో ఆర్యవైశ్యులు బ్రహ్మాండంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్ రావుని సన్మానించినారు. ఈ అన్నదాన కార్యక్రమం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్స్ మండల యూత్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా సోదరీమణులు, గ్రామ ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దసరా ఉత్సవంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య నెలకొన్న ఘర్షణ, ఉద్రిక్తత

**బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డిజే వార్**

**కవ్వింపు చర్యలకు పాల్పడ్డ ఇరువర్గాలు**

నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: దసరా ఉత్సవం రాజకీయ నాయకుల మధ్య సవాల్, ప్రతి సవాల్ గా మారింది. ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరగాల్సిన దసరా ఉత్సవ వేడుకలు రాజకీయ పార్టీల రణరంగ వేదికగా మారింది. అరుపులు, కేకల మధ్య డిజే వార్ పై బిఆర్ఎస్, కాంగ్రెస్ ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. పోలీసుల రాకతో అది కాస్త ఉద్రిక్తతగా మారింది. ఓ దశలో పోలీసుల ఆదేశాలను ఖాతరు చేయకుండా వారితో వాగ్వివాదంకు దిగటంతో పాటు ఇరు పార్టీల వారు పోలీసుల వైపు దూసుకొచ్చారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి దసరా ఉత్సవం పారువేటలో రాజకీయ పార్టీల నాయకులు రాజకీయంతో ఘర్షణ, ఉద్రిక్త, గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పోటీలు పడి డిజేలు ఏర్పాటు చేశారు. ఈక్రమంలో ఇరుపార్టీలకు



చెందిన డిజేలు ఆయా పార్టీలకు చెందిన పాటలతో కార్యకర్తలు డాన్సులు చేస్తున్నారు. స్థానిక పి.ఎస్.ఆర్ సెంటర్ నందు టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాటలు, డాన్సులతో తారసపడ్డారు. దీంతో రెండు డిజేలు ఎవరూ కూడ తగ్గేది లేదని డిజే సౌండ్ లతో సెంటర్ ను అదరగొట్టారు. ఇరు పార్టీల వారు సవాల్. ప్రతి సవాల్ గా పరిస్థితులను మార్చారు. డిజేలతో ర్యాలీలు నిర్వహించారు. దసరా మహోత్సవంను తిలకించేందుకు వచ్చిన భక్తులు, ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. చాలా వరకు భక్తులు వెనుతిరిగారు. కాగా, పోలీసులు జోక్యం చేసుకుని ఆయా పార్టీలకు చెందిన డిజేలను ఆపాలని ఆదేశించారు. అయినప్పటికీ నిర్వాహకులు ఎవ్వరు ఖాతారు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారు. దీంతో నేలకొండపల్లి ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ కు చెందిన డిజే ను తీసుకెళ్తుండుగా ఆ పార్టీ శ్రేణులు అడ్డు తగిలారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులను నిలదీశారు. ఒక పక్క కాంగ్రెస్, మరో పక్క బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఘటనా స్థలం కు చేరుకోవటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నేలకొండపల్లిలో దసరా ఉత్సవం వద్ద ఏం జరుగుతుందోనని అందరి మధ్య టెన్షన్, టెన్షన్ వాతావరణం నెలకొంది. ప్రతీ ఏటా అత్యంత వైభవంగా కొనసాగే దసరా ఉత్సవం ఈ ఏడాది ఉత్సవంలో రాజకీయ ఘర్షణ వివాదాలతో భక్తులు నిరాశకు గురయ్యారు. దసరా ఉత్సవ వేడుకలను రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థం కోసం రాజకీయం చేస్తుండటం పై భక్తులు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మేరమ్మ యాడి ప్రతిష్ట మహోత్సవం

నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: మంగాపురంతండా లో నూతనంగా నిర్మించిన సంత్ సేవాలాల్ , మేరమ్మ యాడి గుడి ప్రతిష్ట కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో ఆపాయ్యంగా పలకరించారు. సేవాలాల్, మేరమ్మ అందరని చల్లగా చూడాలని కోరుకున్నారు. బుధవారం బోనాల కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగాపురం తండా గ్రామ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక



సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, దుర్గారెడ్డి, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మైసయ్య అంతిమయాత్రలో వెల్లి విరిసిన మతసామరస్యం.

**..కులమతాలకు అతీతంగా కన్నీటి వీడ్కోలు..**

కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త ) : కులం వేరు.. మతం వేరు.. రాజకీయ సిద్ధాంతాలు వేరు.. కానీ మనసుల మధ్య ఉన్న అనుబంధం మాత్రం ఒక్కటే.. అని చాటిచెప్పారు..! కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం అకాల మరణం పొందిన కనకం మైసయ్య అంతిమయాత్ర బుధవారం మతసామరస్యానికి ప్రత్యేకగా నిలిచింది. ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మైసయ్య మృతితో క్రైస్తవ కుటుంబంలో విషాదం నెలకొనగా, హిందూ, ముస్లిం సోదరులు ఆయనకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం పార్టీలకు అతీతంగా తరలివచ్చి నివాళులర్పించారు. చిన్ననాటి స్నేహాలు, కష్టపడి బతికిన జీవితం, అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావం.. ఇలా మైసయ్య జీవన ప్రయాణం కూసుమంచిలో మతసామరస్యానికి, మానవ సంబంధాలకు ఆలోచనగా నిలిచింది.పేద కుటుంబంలో పుట్టి.. శ్రమనే నమ్ముకుని..కనకం మైసయ్య (54) సాధారణ కుటుంబంలో జన్మించి, జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు సాగారు. కారు డ్రైవర్గా, ట్రాక్టర్ డ్రైవర్గా, కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగించారు. శ్రమను నమ్ముకుని బతికిన ఆయన కూసుమంచి మండల కేంద్రంలో అందరితో ఆత్మీయంగా మెలిగేవారు. స్థానికంగా పలువురితో సన్నిహిత సంబంధాలు కలిగి, అందరికీ తెలిసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. కష్టపడి పనిచేస్తూ జీవించిన ఆయన.. తన చుట్టూ ఉన్నవారితో ఏర్పరచుకున్న అనుబంధాలనే నిజమైన సంపదగా



మిగిల్చుకున్నారు. మైసయ్య జీవితంలో చిన్ననాటి స్నేహాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఆయన క్లాస్మేట్లలో మాల సామాజిక వర్గానికి చెందిన అంతోటి వెంకన్న, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన మహమ్మద్ సోయబ్ ఇంకా కట్ల నాగేశ్వరరావు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బాధ్యులు ఈదయ్య తో ఉన్న అనుబంధం ఇందుకు నిదర్శనం. చిన్నతనంలో సోయబ్ను ఎత్తుకుని ముద్దాడినంత ఆత్మీయతతో మైసయ్య మెలిగేవారని గుర్తుచేసుకుంటున్నారు. బాల్యంలో మొదలైన ఈ స్నేహబంధం కులమతాల గోడలను ఎప్పుడో దాటిపోయింది. మైసయ్య అంతిమయాత్రలో సోయబ్తో పాటు పలువురు ముస్లిం సోదరులు పాల్గొనడం ఆ అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.పార్టీలకు అతీతంగా నివాళులు..కనకం మైసయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం తదితర పార్టీల నాయకులు నివాళులర్పించారు. తన చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా పెరిగిన మైసయ్య కాలక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి అభిమానిగా కూడా మారారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. హఫీజుద్దీన్,



కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరివెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్రావు, గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి, మహిపాల్, బీజేపీ మండల నాయకుడు గుండా ఉపేందర్రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న కుమార్ నలగాటి నాగయ్య మక్కపల్లి రామకృష్ణ దాసరి వెంకన్న సీపీఎం కార్మిక నాయకుడు చావ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.ఫోన్ ద్వారా పరామర్శించిన మాజీ మంత్రి..మైసయ్య మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.మైసయ్య జీవితం.. సమాజానికి ఓ సందేశం..జీవితమంతా శ్రమిస్తూ, అందరితో ఆత్మీయంగా మెలుగుతూ సాగిన కనకం మైసయ్య ప్రయాణం ఒక విషయం గుర్తుచేస్తోంది. మనిషి గొప్పతనం ఆయన సంపాదించిన ఆస్తుల్లోనో, పొందిన హోదాల్లోనో ఉండదు.. ఆయన చుట్టూ ఉన్నవారి హృదయాల్లో సంపాదించుకున్న స్థానంలో ఉంటుంది. మైసయ్య అంతిమయాత్రలో కనిపించిన కులమతాలకు అతీతమైన ఆత్మీయత అందుకు నిదర్శనం.




## అత్యంత వైభవంగా దసరా వేడుకలు



నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: దసరా పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి నేలకొండపల్లి నందు అత్యంత వైభవంగా దసరా ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీ రాజగోపాల స్వామి దేవాలయం, ఉత్తరేశ్వరస్వామి దేవాలయం, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, భక్త రామదాసు ధ్యాన మందిరం లకు చెందిన దేవత ఉత్సవ మూర్తుల విగ్రహాలను పారువేట లో భాగంగా లోని మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆ తర్వాత దసరా సేవ, పారువేట, శమీపూజ లను జరిపారు. ఈ వేడుకలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చారు. దేవాలయాలలో తెల్లవారు జామునుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, దసరా ఉత్సవం కు పెద్ద సంఖ్యలో తరలిరావటంతో శమీపూజ వద్ద సందడి గా ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు బొందయ్య, మైసా శంకర్, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి ఘనంగా స్వాగతం



నేలకొండపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త: కోదాడ నుంచి ముదిగొండ మండలం లోని వెంకటాపురం కు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు మంగళవారం పైనంపల్లి టోల్ గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన సాయినవీన్, చారీ తదితరులు పాల్గొన్నారు.

## కనకం మైసయ్య మరణం తీరని లోటు..

కూసుమంచి, అక్టోబర్ 21 (ప్రభాతవార్త ) : కనకం మైసయ్య అకాల మరణం పూడ్చలేని లోటని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. కనకం మైసయ్య పార్థీవ దేహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలో ఏ గ్రామంలో నుంచైనా సమస్య ఉందని మైసయ్య కు విన్నవిస్తే ఆ సమస్య తనదిగా భావించి అందరికీ తగిన న్యాయం చేసిన వ్యక్తి అని చేసుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించడం జరిగింది. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజ్ వెంకన్న, వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, అర్వపల్లి ఉపేందర్,టీడీపీ నాయకులు గోవింద ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలే పోలీస్ శాఖకు స్ఫూర్తి

**దేశవ్యాప్తంగా 154 మంది పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు**



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక శస్త్ర నిర్వహించి గౌరవ వందనం సమర్పించగా, అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైన్యంతో జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసుల త్యాగాలకు గుర్తుగా ఏటా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. 2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వీరిలో తెలంగాణకు చెందిన నలుగురు ఉన్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. ఉగ్రవాదం, నక్సలిజం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఇల్లందు ఖ్యాతిని చాటిన యువతకు ఉత్తమ ప్రభావశీలుల పురస్కారాలు

**ఇల్లందు చరిత్ర, సంస్కృతి, ఆహార విశిష్టతలను సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం**

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాల వేదికగా ఇల్లందు పట్టణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార ప్రత్యేకతలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ పట్టణానికి గుర్తింపు తీసుకువస్తున్న ఇద్దరు యువకులకు ఉత్తమ ప్రభావశీలుల పురస్కారాలు లభించాయి. ఇల్లందు వైబ్స్ నిర్వాహకుడు సెనిగరపు సుజిత్‌కుమార్, ఇల్లందు మీమ్స్ నిర్వాహకుడు క్యూ.ఎం.డి. షరీఫుద్దీన్ ఈ పురస్కారాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఇల్లందు పట్టణంలోని చారిత్రక విశేషాలు, స్థానిక ఆహార సంస్కృతి, ప్రజల జీవనశైలి, ప్రత్యేకతలను దృశ్యరూపాల ద్వారా ప్రజలకు పరిచయం చేస్తూ ఈ రెండు సామాజిక మాధ్యమాల వేదికలు విశేష ఆదరణ పొందుతున్నాయి. పట్టణానికి సంబంధించిన ఆసక్తికరమైన అంశాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, స్థానిక విశిష్టతలను ఇతర ప్రాంతాల వారికి సైతం పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సామాజిక అంశాలపై స్పందిస్తూ, అవసరమైన సమయాల్లో తమ వంతు సహకారం అందిస్తూ సామాజిక బాధ్యతను చాటుకోవడం ఈ యువకుల ప్రత్యేకతగా నిలుస్తోంది. స్థానిక సమస్యలు, పట్టణ అభివృద్ధి అంశాలు, ఇల్లందు ప్రత్యేకతలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో యువత చూపుతున్న చొరవకు ఈ పురస్కారాలు గుర్తింపుగా నిలిచాయి. స్థానిక ప్రతిభకు తగిన గుర్తింపు లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇల్లందు పేరు మరింత విస్తృతంగా ప్రాచుర్యంలోకి తీసుకెళ్లేందుకు పురస్కారాలు యువతకు ప్రోత్సాహాన్నిస్తాయని అభిప్రాయపడ్డారు.

## అక్టోబర్ 23న అండర్-17 బాలుర క్రికెట్ ఎంపికలు

**కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఉదయం 9 గంటలకు నిర్వహణ**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్-17 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలను ఈ నెల 23న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు వై. చిన్ని, బి. బావ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2010 జనవరి 1 తర్వాత జన్మించిన, 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు చదువుతున్న విద్యార్థులు ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తీసుకురావాలి. ఇంటర్మీడియట్ విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్‌తో పాటు పదో తరగతి పాస్ మెమోను సమర్పించాలి. అర్హత కలిగిన క్రీడాకారులు ఈ నెల 23న ఉదయం 9 గంటలకు అవసరమైన ధ్రువపత్రాలతో ప్రకాశం స్టేడియంలో హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాలకు వి. నరేశ్ కుమార్ (9951274678) ను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా మైసమ్మతల్లి శోభాయాత్ర

**నృత్యాలు చేసిన కొత్వాల దంపతులు**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. పూజారులు పురాణం పవన్ శాస్త్రి, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉద్వాసన పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి శోభాయాత్రను పురవీధుల గుండా వైభవంగా నిర్వహించారు. అనంతరం భద్రాచలంలో అమ్మవారి నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. శోభాయాత్రలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల దంపతులు నృత్యాలు చేస్తూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## దంసలాపురం మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు మృతి

**భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ప్రముఖులు**

**అంతిమయాత్రకు తరలివచ్చిన వేలాదిమంది ప్రజలు**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**



ధంసలాపురం మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. సిపిఎం పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించిన ఆయన 2006 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందారు. స్థానిక అగ్రహారం, సీతారాంపురం, దంసలాపురం కొత్త కాలనీల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక పేద ప్రజలకు తలలో నాలుకలా వ్యవహరిస్తూ, ఎప్పుడు ఎవరికి కష్టం వచ్చినా ముందుండే నాయకుడిగా ఆకుల వెంకటేశ్వర్లు పేరు తెచ్చుకున్నారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 20 వ తేదీన తుది శ్వాస విడిచారు. బుధవారం ఆయన అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆకుల వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు పార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేశ్వర్లు సేవలను వారు గుర్తు చేసుకున్నారు స్థానిక దంసలాపురం అగ్రహారం కొత్త కాలనీ సీతారాంపురం ప్రజలు భారీ ఎత్తున ఆకుల వెంకటేశ్వర్లు అంత్యక్రియలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ఆకుల వెంకటేశ్వర్లు కు భార్య, కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

**సమాజంలోని దుష్టశక్తులను రూపుమాపాలి**

**శాంతి, సామరస్యాలతోనే సమాజాభివృద్ధి సాధ్యం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, అన్యాయాలు, దుష్టశక్తులను రూపుమాపి ధర్మమార్గంలో పయనించడమే దసరా పండుగ ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ, రామవరం అంబేద్కర్ చమన్ వద్ద సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక జమ్మి పూజల్లో పాల్గొని, సంప్రదాయబద్ధంగా రావణాసురుడి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాణసంచా వెలుగుల మధ్య జరిగిన రావణవధను తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల జీవితాల్లో విజయదశమి కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శాంతి, సామరస్యాలను కాపాడుకుంటూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు, సింగరేణి కార్మికులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి, జె. గట్టయ్య, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.